తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
24 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :



# ముగిసిన 'సీఎం కప్'

**పురుషుల జట్టు విజేత వనపర్తి, మహిళల జట్టు విజేత గద్వాల**

**బహుమతులు ప్రధానం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి**




నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23(జనం సాక్షి): సీఎం కప్ రెండవ ఎడిషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు మక్తల్ పట్టణంలో సోమ వారం ప్రశాంతంగా ఘనంగా ముగిసాయి.గత శుక్రవారం ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో 33 జిల్లాల నుండి 66 టీంలు సుమారు 1200 మంది క్రీడాకారు లు, కోచ్ లు,వారి సహాయకులు పాల్గొన్నారు.నేటి ముగింపు కార్యక్రమంలో మంత్రి డా.వాకిటి శ్రీహరి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్వహణ బాధ్యతలను సమ ర్థవంతంగా నిర్వహించిన జిల్లా క్రీడశాఖ అధికారి శెట్టి వెంకటేష్ ను,పిడి విష్ణు,పి ఈ టి రాఘవేందర్ లను అభి నందించారు. మక్తల్ పట్ట ణంలో త్వరలో 25 కోట్లతో స్టేడియం పనులు ప్రారంభ మవుతాయని అది పూర్తి అయితే ఇక్కడ జాతీయ స్థాయి పోటీలు నిర్వహి స్తామని తెలిపారు. నేడు ఉదయం పురుషుల,మహిళల జట్ల ఫైనల్ మ్యాచ్ లు హోరా హోరీగా జరిగాయి. మహిళల విభాగంలో గద్వాల జట్టు వర్సెస్ రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 36-31 పాయింట్ల తేడాతో గద్వాల విజేతగా నిలిచిం ది,మూడవ స్థానం కోసం కరీంనగర్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 37-18 పోయింట్ల తేడాతో కరీంనగర్ మూడవ స్థానం కైవసం చేసుకుంది. మిగతా6లో

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పారదర్శకంగా నిర్వహణకు అన్ని చర్యలు
- పదో తరగతి పరీక్షలకు సమగ్ర ఏర్పాట్లు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (జనంసాక్షి): మార్చి 14 నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహిం చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో విద్య, పోలీస్, రెవిన్యూ, వైద్య ఆరోగ్య, తపాలా, విద్యుత్, ఆర్టీసీ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం తొలిసారిగా ప్రతి పరీక్షకు మధ్య నాలుగు రోజుల వ్యవధి ఉండటం విద్యార్థులకు మంచి అవకాశమని పేర్కొన్నారు. ఈ విరామాన్ని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు అవసరమైన విద్యా మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.పదో తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం మిగతా7లో

# ప్రజావాణి బలోపేతానికి నోడల్ అధికారి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (జనం సాక్షి): ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు... ప్రజావాణి కార్యక్రమాన్ని బలోపేతం చేసేందుకు పత్తి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం మెదక్ జిల్లాలోని నిజాంపేట్ మండలంలో మిగతా6లో



## గోల్డ్ మెడల్ సాధించిన అదనపు ఎస్పీని అభినందించిన జిల్లా ఎస్పీ

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23(జనం సాక్షి):తెలంగాణ రాష్ట్ర స్థాయి4 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో నారాయణపేట జిల్లా అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్ జోగులాంబ జోన్-7 నుండి లాన్ టెన్నిస్ లో విశిష్ట ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని సాధించారు.50 ఏళ్ల పైబడిన సీనియర్ అధికారుల లాన్ టెన్నిస్ విభాగంలో పాల్గొన్న అదనపు ఎస్పీ అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తూ ప్రత్యర్థులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎస్పీ ప్రధాన కార్యాలయంలో మిగతా5లో

# పీఎం శ్రీ పాఠశాలల పనితీరుపై కేంద్ర పరిశీలకురాలి సమీక్ష

**లోపాల సవరణకు తక్షణ చర్యలు : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్‌నగర్ బ్యూరో ఫిబ్రవరి 23 (జనం సాక్షి): జిల్లాలో అమలవుతున్న పీఎం శ్రీ పాఠశాలల పనితీరుపై కేంద్ర నోడల్ అధికారి, ప్రత్యేక పరిశీలకురాలు ఫరీదా మహమూద్ నాయక్ సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమక్షంలో కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో జిల్లాలోని 26 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాలల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలల్లో అమలవుతున్న అన్ని కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, మౌలిక సదుపాయాల, విద్య బోధన అభివృద్ధికి, ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర పరిశీలకురాలు సూచించిన కొన్ని విషయాలపై కూడా తక్షణ చర్యలు తీసుకొని సవరిస్తామని అన్నారు. సమీక్షకు ముందు అకాడమిక్ మానిటరింగ్ అధికారి డి. శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఎం శ్రీ మిగతా12లో



## వెల్దుర్తి మండల వ్యాప్తంగా భేటీ జన్మోత్సవం

వెల్దుర్తి ఫిబ్రవరి 23 జనం సాక్షి : ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా సోమవారం అంగన్వాడి కేంద్రాలలో భేటీ జన్మోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో ఆడపిల్ల పుడితే అపశకనంలా భావించే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఆడపిల్లను ఒక మహాలక్ష్మిలా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని మహిళలు అన్ని రంగాలలో రాణించేలా మనమందరము కృషి చేయాలన్నారు ఆడపిల్లల సంరక్షణ కోసమే అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, గౌస్య, స్వప్న, సావిత్రి, లక్ష్మి, దేవలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



న్యాల్ కల్, ఫిబ్రవరి 23, (జనం సాక్షి) : న్యాల్ కల్ లోని శ్రీ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు సోమవారం పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. పాఠశాలకు చెందిన పదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న పలువురు విద్యార్థినిలకు అవసరమైన మేర మండల విద్యాధికారి మారుతి రాథోడ్, స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ తదితరులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి, సిబ్బంది, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


## కౌన్సిలర్‌కు మిత్ర బృందం సన్మానం



అల్లంపూర్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి) : వడ్డేపల్లి మున్సిపల్ ఎలక్షన్లలో పైపాడు గ్రామానికి చెందిన ఒకటో వార్డు నుండి గెలుపొందిన కురువ పావని గోపాల్ దంపతులను పార్టీలకతీతంగా,తన 2004-05పదవ తరగతి స్నేహితులు కలిసి శుభాభినందనలు తెలియజేసి పట్టణాన్ని అభివృద్ధి చెయ్యాలని కోరడం జరిగింది. పైపాడ్ లో మౌళిక సదుపాయాల రూపాకల్పన కు కృషి చేయాలని మిత్ర బృందం ఈ సందర్భంగా కోరారు.

## సంపత్ కుమార్‌ను కలిసిన కౌన్సిలర్ మద్దిలేటి

అల్లంపూర్ ఫిబ్రవరి 23(జనం సాక్షి) : అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ చెందిన 16వ వార్డ్ కౌన్సిలర్ హైదరాబాద్‌లో ఏఐసిసి కార్యదర్శి, మాజీ శాసనసభ్యులైన డాక్టర్ సంపత్ కుమార్ నివాసంలో సోమవారం హైదరాబాదులో 16వ వార్డ్ కౌన్సిలర్ మద్దిలేటి దంపతులు సంపత్ కుమార్ కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. వార్డులో ఉన్న పలు సమస్యలను సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో సత్వరమే అన్ని విధాల ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ, బాలరాజు,చిన్న బాబు పాల్గొన్నారు.



# నూనెగింజల సాగుపై రైతులకు శిక్షణ

టేక్మాల్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి ) టేక్మాల్ మండల పరిధిలో కుసంగి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో నూనెగింజల సాగుపై రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం కెవికె శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి, నూనెగింజల పంటలు పండించడం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని పొందవచ్చని తెలిపారు. ఒకసారి వాడిన నూనెను తిరిగి వాడటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, అందుకే కుసుమలు, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి పంటలు పండించి స్వచ్ఛమైన నూనెను ఉపయోగించుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ ఏడీఏ విజయ నిర్మల, ఏఓ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, యంత్ర పరికరాలు, యూరియా బుకింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ సంగమేశ్వర గౌడ్ మాట్లాడుతూ.. నేల ఆరోగ్యం కాపాడేందుకు సేంద్రీయ ఎరువుల తయారీలో ఎఫ్‌పీఓ, కేవీకే నిరంతరం తోడ్పాటు అందిస్తాయన్నారు. వర్మీ కంపోస్ట్, అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి సేంద్రీయ కషాయాల తయారీపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరీష్, ఎఫ్‌పీఓ సీఈఓ వెంకట్, రైతులు పాల్గొన్నారు.



## రూ.70 లక్షలతో అభివృద్ధి పనులు

మునిపల్లి, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మునిపల్లిలో రూ.



70 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని స్థానిక సర్పంచ్ సౌందర్య నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మంజూరు అయిన, రూ. 70 లక్షలతో గ్రామంలో రోడ్లు, ప్రహరీ గోడ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర వాటికి సర్పంచ్ రాజగోని సౌందర్య నరేందర్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ తాటిపల్లి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ బి. పాండు, కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో మండలంలోని పలు గ్రామాలకు అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేశారని తెలిపారు.గ్రామంలోని నూతన బైపాస్ రోడ్డు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు రోడ్ మునిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, ఎస్సీ కాలనీ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం మంత్రి నిధులు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ సౌందర్య నరేందర్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులకు, నాయకులకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహ గౌడ్ , నగేష్, యాదయ్య, సర్పంచులు నారాయణ యాదవ్, వెంకట్ రాములు, వీరన్న, మల్లేశం, అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు పటేల్ మునిపల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరు యాదవ్, సీనియర్ నాయకులు సుదర్శన్, యాదగిరి గౌడ్, ఎంఈఓ భీమ్ సింగ్, ఎంపీడీవో,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక




జనం సాక్షి ఫిబ్రవరి 23: మెదక్ జిల్లా. పెద్ద శంకరంపేట్.

పెద్ద శంకరంపేట మండల ప్రజా వేదికలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలను సత్వర పరిష్కారం లభిస్తుందని ఎమ్మార్వో శంకర్, ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు.

కార్యక్రమానికి మండల తహసీల్దార్ తో పాటు ఎంపీడీవో ఇతర మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజా వాణి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

ఈ సందర్భంగా అధికారులు ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

# పసిపాప ప్రాణం తీసినఅగ్రకుల అహంకారం

పోలీసుల నిర్లక్ష్య ధోరణి సరికాదు
దోషులను తక్షణమే అరెస్టు చేయాలి
కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు డిమాండ్

కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 23,(జనంసాక్షి):- నాగర్ కర్నూలు జిల్లాలోనికుమ్మెర మల్లన్న జాతర లో అగ్రకుల అహంకారం బుసలుకొట్టి అభంశుభం తెలువని పసిపాప ప్రాణం తీసింది.జరిగిన అమానవీయ సంఘటనను సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలని కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు డిమాండ్ చేశారు.దర్శన కోసం గుడికి వెళ్తే దర్శనం చేసుకోనియకుండా అడ్డుకొని బెదిరించి అసలు మీరు ఈ గుడి ప్రాంగణంలోకే రాకకూడదని వాళ్లని అసహ్యంగా మాట్లాడడం జరిగిందన్నారు.శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ తుకారం రెడ్డితదితరులు కలిసి ఆ కుటుంబాన్ని ఒక రూములో బంధించి ఆటవికంగా దారుణంగా కొట్టడం జరిగింది. అయ్యా ఆపండి మా మీద ఎందుకు అంత కక్ష, కనీసం నా కూతురు ఆ పసిబిడ్డను చూసి మమ్మల్ని వదిలేయండి అని ప్రాధేయపడ్డారు. అయినా కూడా ఆ దుర్మార్గుడు వదలకుండా,ఆ పసికందును తన్నడం జరిగింది.పాపం ఆ చిన్నారిని హాస్పిటల్ తీసుకెళ్తే చనిపోవడం జరిగింది,



ఈ సంఘటన జరిగి మూడు రోజులు అవుతున్న పోలీసుల నిర్లక్ష్య ధోరణి తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. అగ్రకుల అహంకారంతో పసి పాపను పొట్టన పెట్టుకున్న ఆ దుర్మార్గుడికి ఖచ్చితంగా శిక్ష పడాలని కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు డిమాండ్ చేశారు.

# భూగర్భ జిల్లాల రక్షణకు రైతులు ఆరుతడి పంటలు వేయాలి




తూప్రాన్ ఫిబ్రవరి 23(జనం సాక్షి): భూగర్భ జలాల పరిరక్షణకు రైతులు పంట మార్పిడిలు తక్కువనీరు తో పండించే ఆరుతడి పంటలు వేయాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రతాపరెడ్డి తెలిపారు. తూప్రాన్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి, దానిని ఎలా పెంచుకోవాలో వివరించారు. రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగంపై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి మాట్లాడుతూ సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు, ఏఈఓలు సంతోష్ కుమార్ ఇంద్రయ్య పాల్గొన్నారు.





## కల్వకుర్తిమున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తా

### - ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 23,(జనంసాక్షి): కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్‌లు హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో

# సంగారెడ్డి పోలీసుల ప్రతిభ

**6-గోల్డ్, 8-రజితం, 7 కాంస్య పథకాలు సాధించిన క్రీడాకారులు**

**అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

సంగారెడ్డి, ఫిబ్రవరి 23 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సంగారెడ్డి జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సంగారెడ్డి జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 21 పతకాలు (6-బంగారు, 8-రజత, 7-కాంస్య) సాధించి జిల్లాను ముందు వరుసలో నిలిపారని జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలు అందజేసిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లా పోలీసులు రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారని కొనియాడారు. గెలుపుఓటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాకు పతకాలు తీసుకువచ్చిన క్రీడాకారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.

**బంగారు పతక విజేతలు... :** ఈడీ. సజీవ్ బ్యాడ్మింటన్ (50ం) సింగిల్స్, బి. ఆదిత్య సాంప్రదాయ యోగా, ఆర్. సాయిరామ్ వెయిట్ లిఫ్టింగ్ (60 కేజీలు), కె. జ్యోతి పవర్ లిఫ్టింగ్, చి. భాగ్యవతి వెయిట్ లిఫ్టింగ్,

**రజత పతక విజేతలు... :** ఈడీ. సజీవ్ బ్యాడ్మింటన్ (45ం) డబుల్స్, జి. సంతోష్ కుమార్ తైక్వాండో (74--80 కేజీలు), డి. మధు రెజ్లింగ్, ఎల్. చంద్రశేఖర్ రెజ్లింగ్, ఎల్. చంద్రశేఖర్ వెయిట్ లిఫ్టింగ్ (60 కేజీలు), ఎన్. చంగున, కె. శ్రావ్య బ్యాడ్మింటన్, కె. శ్రావ్య వెయిట్ లిఫ్టింగ్.

**కాంస్య పతక విజేతలు.. :** కె. శ్రావ్య షాట్‌పుట్, వి. దేవి సింగ్ రెజ్లింగ్, కె. సాయి తేజ గౌడ్ బాక్సింగ్ (75--80 కేజీలు), పి. ప్రతాప్ రాథోడ్ వెయిట్ లిఫ్టింగ్ (60 కేజీలు), జె. శివ కుమార్ ఆర్టిస్టిక్ యోగా సింగిల్, ఎల్. రవి కుమార్ రెజ్లింగ్ (77 కేజీలు) విజేతలుగా నిలిచారు. ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఆర్.ఐ డానియెల్, రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఎస్.ఐ శ్రీశైలం, అశోక్ పాల్గొన్నారు.



## సంపత్ కుమార్‌ను కలిసిన కౌన్సిలర్లు



అల్లంపూర్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి)
ఐజ మున్సిపాలిటీ చెందిన హైదరాబాద్‌లోని ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ శాసన సభ్యులైన డాక్టర్ సంపత్ కుమార్ నివాసంలో సోమవారం 3వ వార్డ్ కౌన్సిలర్ సంతోష మైనర్ బాబు దంపతులు సంపత్ కుమార్ కలిసి మర్యాదపూర్వకంగా శాలువా పూలమాలతో సత్కరించారు. వార్డులో ఉన్న పలు సమస్యలను సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో సత్వరమే అన్ని విధాల ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ గిత్తల దేవరాజు, జిల్లా అధికార ప్రతినిధి మైనర్ బాబు,సుధాకర్, ఎసేప్ తదితరులు పాల్గొన్నారు.

## సంపత్ కుమార్‌ను సత్కరించిన కౌన్సిలర్ గోరంట్ల సులోచనమ్మ గోరంట్ల రవీంద్ర



హైదరాబాద్‌లోని ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులైన డాక్టర్ సంపత్ కుమార్ నివాసంలో 15వ వార్డ్ కౌన్సిలర్ గోరంట్ల సులోచనమ్మ గోరంట్ల రవీంద్ర దంపతులు సంపత్ కుమార్‌ని కలిసి మర్యాద పూర్వకంగా శాలువా పూలమాలతో సత్కరించారు. వార్డులో ఉన్న పలు సమస్యలను సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఏ సమస్య ఉన్న సత్వరమే అన్ని విధాల ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవేందర్, నరేంద్ర వర్మ మాజీ సెక్రటరీ బాలరాజ్. ఓబనగిరి దేవరాజ్.. దుబ్బ జమ్మన్నగారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లులేని వారికీ ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయిస్తా

**మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**



కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 23,(జనంసాక్షి): నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీలోని 7వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డిసహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అండగా నిలుస్తుందని అన్నారు. మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో ఇల్లు లేని వారికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిసహకారంతో అందరికీ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. హౌసింగ్ ఏ ఈ కవిత, వార్డ్ ఆఫీసర్ నాగేంద్ర,మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు,మాజీ వార్డ్ మెంబర్ సామ బంగారి,రావుల చెన్నకేశవులు పంబాల అంజన్ కుమార్ పంబాల బాలరాజ్, రావుల శ్రీనివాసులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణకు 28న ర్యాలీ

**హిందూ ఫౌండర్ అధ్యక్షులు చంద్రారెడ్డి గురూజీ**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఈనెల 28న జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు హిందూ ఫౌండర్ ప్రెసిడెంట్ బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 9 గంటలకు సాయి గార్డెన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సనాతన బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని పాఠశాల పుస్తకాలలో ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్, శోభారాణి, శ్రీను, రాము, శిరీష, ప్రతాప్, పద్మ తదితరులు పాల్గొన్నారు.






## తల్లిదండ్రుల పోషణ వారసుల బాధ్యత

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 జనంసాక్షి : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ పిల్లలపై వారసుల బాధ్యతని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను విస్మరించినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని, జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, హెచ్చరించారు. ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 16 మంది ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే, బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

**పెద్ద శంకరంపేట తహసిల్దార్ శంకర్**

పెద్ద శంకరంపేట, ఫిబ్రవరి 23 (జనం సాక్షి): ప్రజావాణి కార్యక్రమంతో ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పెద్ద శంకరంపేట తహసిల్దార్ శంకర్, ఎంపీడీవో క్రాంతి కుమార్ అన్నారు. పెద్ద శంకరంపేట మండల ప్రజా వేదికలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ తో పాటు ఎంపీడీవో ఇతర మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

## మామిడి రైతులను ఆదుకోవాలి

**జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆంజనేయులు**

వీపనగండ్ల, ఫిబ్రవరి 24 (జనం సాక్షి)
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామాన్ని సందర్శించారు. మామిడి తోటల రైతులను, మామిడి తోటల కౌలు రైతుల మామిడి తోటలకు వివిధ రకాల తెగుళ్ల మూలంగా నష్టపోయిన కౌలు రైతు మామిడి తోటను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బి రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాల నుండి ప్రధానంగా కొల్లాపూర్ నియోజక వర్గ గ్రామాలలో మామిడి తోటల రైతులు, మామిడి తోటల కౌలు తీసుకున్న రైతులు ఎకరాకు ప్రతి సంవత్సరము అరవై వేల రూపాయల పైబడి పెట్టిన పెట్టుబడిని, రాబడి రాక నష్టపోతున్నారు అని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ మౌలాలి సంగనేనిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ ఎండి మహబూబ్ పాషా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బి రామచంద్రయ్య గౌడ్ కౌలు రైతు బీసన్న, రైతు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులతో విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీత

**జిల్లా విద్యాధికారి విజయ**

మెదక్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి): టాలెంట్ టెస్టులు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి దోహద పడుతాయని మెదక్ జిల్లా విద్యాధికారి విజయ అన్నారు. ఫిజికల్ సైన్స్ ఫోరం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ సామాన్య శాస్త్రం పట్ల ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు అభిరుచిని పెంపొందించుకోవాలని, ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణ కార్యక్రమంలో . అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్. సుదర్శన్ మూర్తి,. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి వివిధ మండలాల విద్యాధికారులు శంకర్., మధుమోహన్, డిసిఈబి సెక్రెటరీ జీ.శ్రీనివాస్, సైన్స్ ఫోరం బాధ్యులు దయానంద రెడ్డి , ప్రభు, మల్లారెడ్డి , సుంకరి కృష్ణ, ఊరటి నర్సింలు, రజిని, ఇందిర, సంతోష్, దశరథ్, పండరి, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కోదండపురంలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

అల్లంపూర్ ఫిబ్రవరి 23(జనం సాక్షి)
అల్లంపూర్ నియోజకవర్గంలో ఎర్రవల్లి మండలం పరిధిలోని కోదండపురం గ్రామ రైతు వేదిక ప్రాంగణంలో సోమవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్, ఉద్యానవన శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి శ్రీ సురేష్ కుమార్ గౌడ్, శ్రీ బిందు, ప్రవలిక, నరేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలు అందిస్తున్నందున రైతులు సంప్రదాయ పంటల నుండి ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు.
(దళారీ వ్యవస్థ రద్దు చేయాలి)
ప్రభుత్వం అధిక సబ్సిడీలతో పాటు గ్యారెంటీ ధర కల్పిస్తున్నందున దళారుల ప్రమేయం లేకుండా లాభాలు నేరుగా రైతులకే అందుతాయని తెలిపారు. ఏవో మాట్లాడుతూఆయిల్ పామ్ ఒకసారి నాటితే 25--30 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయాన్ని



ఇస్తుందని, ఇది రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు..
(త్వరలోప్రాసెసింగ్ మిల్లు ఏర్పాటు:)
బీచుపల్లి వద్ద త్వరలోనే ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనివల్ల కొనుగోలు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని ఏవో తెలిపారు. (సాగుకాలపరిమితి ప్రయోజనాలు గురించి ఏవో మాట్లాడుతూ) తోట నాటిన 3వ సంవత్సరం నుండి దిగుబడి ప్రారంభం పూర్తి స్థాయి దిగుబడి 4వ సంవత్సరం నుండి గరిష్ట స్థాయిలో పంట మార్కెట్ స్థిరత్వం ఎకరానికి అధిక దిగుబడి, మార్కెట్ ఒడిదుడుకుల భయం తక్కువ కొనుగోలు గ్యారెంటీ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే మిల్లుల ద్వారా నేరుగా కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్‌లు పంపిణీ

**అందజేసిన సత్యసాయి సేవా సమితి**



కృష్ణ, ఫిబ్రవరి 23 (జనం సాక్షి):
పదో తరగతి పరీక్షలు రాసే కుస్నీ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 68 మంది విద్యార్థులకు సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాఖ కన్వీనర్ బి. భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్ష సమయంలో సమయ పాలన పాటించడం, ప్రశ్నపత్నాన్ని జాగ్రత్తగా పూర్తిగా చదవడం, సమాధానాలను స్పష్టంగా, శ్రద్ధతో రాయడం వంటి కీలక సూచనలు అందించారు.అలాగే, పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మానసిక ఒత్తిడిని తగ్గించుకునే విధానాలు, ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కొనే మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోస్టుమాస్టర్ శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయ బృంద సభ్యులు సంతోషి, నరేందర్, ఖాసీం అలీ, నర్సిములు, సత్యనారాయణ రెడ్డి, స్వాతి, గీత, సౌమ్య, నాగేష్, రాధిక, ఆరీఫ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇంకెపుడు ఇస్తారు విడుదల : సిపిఎం

కృష్ణ ఫిబ్రవరి 23 (జనం సాక్షి ):
కృష్ణ మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామములో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు రబీ రైతు భరోసా నిధులు ఎప్పుడూ విడుదల చేస్తారని జాప్యాన్ని నిరసిస్తు సోమవారం ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన



తెలిపారు. సిపిఎం పార్టీ మండల నాయ కులు బోల్ల దేవప్ప మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం రబి రైతు భరోసా పెట్టుబడి సాయం సాగుకాలం గడుస్తున్న సాయం అందకపోతే రైతు ఎలా బతకాలి అన్న దాత ఆకలి కేకలు వినబడటం లేదా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉంది తక్షణమే రబీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నరసప్ప గడుగు మల్లేష్ చందాపురం రామప్ప తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నరసింహ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు : సిపిఎం

వీపనగండ్ల, ఫిబ్రవరి 23 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల కేంద్రంలో కామ్రేడ్ నరసింహ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ నరసింహ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం నేతలు అన్నారు. మతోన్మాద, నక్సలైట్ల దాడిలో అసువులు బాసిన కామ్రేడ్ నరసింహ 35 వ వర్ధంతిని పురస్కరించుకొని వీపనగండ్ల మండల కేంద్రంలో కొవ్వొతులతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఆది మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం కష్టజీవులు చేసిన పోరాటంలో ప్రజలను చైతన్యం చేసి అనేక పోరాటాలు నిర్వహించారని 1989 లో జిల్లాలో ముమ్మరంగా భూ పోరాటాలు జరిగాయని విద్యార్థి సమస్యలకు పరిమితం కాకుండా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబలి కేంద్రాలను నిర్వహించి పేద వర్గాల ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పక్షాన నరసింహ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఆది,మండల కమిటీ సభ్యులు ఆశన్న, వెంకటయ్య,ఈశ్వర్,వెంకన్న గౌడ్,నరసింహ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# రాంచందర్ రావుది అక్రమ అరెస్ట్

**ప్రభుత్వ వైఖరికి అంబేడ్కర్ విగ్రహం వద్ద బిజెపి నిరసన**



నారాయణపేట ఫిబ్రవరి 23(జనం సాక్షి): కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట్రమణరెడ్డి పై కాంగ్రెస్ నాయకుల దాడిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మూతికి నల్ల బట్ట కట్టుకుని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ , వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ ఇద్దరు సీఎంల ను ఓడించిన బిజెపి కామారెడ్డి ఎమ్మెల్యే గా గెలిచిన కాటిపల్లి వెంకటరమణరెడ్డి కాంగ్రెస్ అవినీతిని బయట పెడతానని సవాల్ చేస్తే కాంగ్రెస్ నాయకులు ముందుకు రాకుండా బిజెపి ఎమ్మెల్యే ఇంటి పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒక ఎమ్మెల్యే కూడ భద్రత లేదని ఇక సామాన్యుని పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. దీనిని తెలం గాణ సమాజం హర్షించదని అన్నారు.వెకటరమణరెడ్డి కి సంఘీభావంగా తెలిపేందుకు కామారెడ్డికి వెళుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును ,ఎంపీలు,ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేయని అన్నారు. రాష్ట్రంలో గతంలో బి ఆర్ ఎస్ ,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దారిన వెళుతున్నాయని విమర్శించారు. పద్ధతి మార్చుకోకపోతే బిజెపి ఉగ్రరూపం చవి చూడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ల అపిరెడ్డిపల్లి రాము,రాఘవేంద్ర,ప్రభాకర్ ,లక్ష్మప్ప,సౌజన్య, మాణిక్యమ్మ,బిజెపి నాయకులు వెంకట్రాములు, మిర్చివెంకటయ్య, బాలరెడ్డి,జి.రాఘవేంద్ర రెడ్డి,శ్రీనివాస్ ,నక్క సత్యనారాయణ, వడ్డేదత్తు,మండల బిజెపి అధ్యక్షుడు సాయిబన్న ,కురువ శ్రీను,చలపతి తదితరులు పాల్గొన్నారు.

# పప్పేత్రిలో ప్రథమ స్థానం జిల్లాకు గర్వకారణం

**కలెక్టర్ పట్నాయక్**



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23(జనం సాక్షి):రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పప్పెట్రీ పోటీలలో నారాయణపేట జిల్లా ఉపాధ్యాయులు ప్రథమ స్థానం సాధించడం జిల్లాకు గొప్ప గౌరవకారణమని జిల్లా కలెక్టర్ గారు తెలిపారు. ఈ ఘన విజయం సాధించిన ఉపాధ్యాయులు శ్వేతా కమ్సాన్‌పల్లి, అంబిక, కుర్వవాడ, ధన్వాడ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సోమవా రం తన చాంబర్‌కు పిలిపించి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయు లు చూపిన సృజనాత్మకత, అంకితభావం, వినూత్న బోధనా పద్ధతులు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకు వచ్చాయని ప్రశంసించారు. పప్పెట్రీ వంటి సృజనాత్మక విద్యా విధానాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తీకరణ నైపుణ్యం, నాయకత్వ లక్ష ణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ఇలాంటి విజయాలు ఇతర ఉపాధ్యా యులకు స్ఫూర్తిగా నిలిచి జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.జిల్లాలో అమలవుతున్న యంగ్ ఓరేటర్స్ క్లబ్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆంగ్ల భాషా సామర్థ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ధైర్యాన్ని పెంపొందిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి బలమైన పునాదిగా నిలుస్తాయని, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగితే నారాయణపేట జిల్లా విద్యారంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ఈ విజయానికి మార్గనిర్దేశం చేసిన జిల్లా విద్యాశాఖాధికారిని కలెక్టర్ అభినందిస్తూ, ఉపాధ్యా యులను ప్రోత్సహించే నాయకత్వం జిల్లాలో సృజనా త్మక విద్యా వాతావరణాన్ని ఏర్పరుస్తోందని కొనియాడారు.ఈ జిల్లాకు కీర్తి తీసుకువచ్చిన విజేత ఉపాధ్యాయులు వారిని మార్గనిర్దేశం చేసిన విద్యాశాఖాధికారిక జిల్లా పరిపాలన తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 జనంసాక్షి
గత 20 సంవత్సరాలుగా వనపర్తి మార్కెట్ యార్డులో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పెబ్బేరు మండలం జనంపల్లి గ్రామానికి చెందిన పరశురాం ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, వనపర్తి మార్చురిలో ఉన్న మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా నల్లచెరువు కట్ట దగ్గర ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని వనపర్తి జిల్లా ఆస్పత్రికి తీసుకురాగా చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు పరుశురాంకు భార్య శారద ఇద్దరు కుమారులు ఉన్నట్లు వారు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందేలా చూస్తారని ఎమ్మెల్యే వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**

వనపర్తి పట్టణం రెండో వార్డ్ కు చెందిన బలరాం రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, సోమవారం వారి ఇంటి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య చేసే తోపాటు కూతురు కుమారుడు ఉన్నారని వారిని ఆదుకోవాలని వారు ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఇలాంటి అవసరం ఉన్న తాను అండగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి పట్టణం పదవ వార్డు నాగవరం కు చెందిన మంగలి నాగమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో కుడి చేయి విరిగిపోయింది.ఈ క్రమంలో వనపర్తి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగమను సోమవారం వనపర్తి శాసనసభ్య పరామర్శించారు.నాణ్యవంతమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పదో వార్డు కౌన్సిలర్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్టియు లక్ష్యం

**పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి**

నారాయణపేట ఫిబ్రవరి 23 (జనంసాక్షి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పిఆర్‌టుయు పని చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం పిఆర్టియుటిఎస్ ఉట్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నపోర్ల లో ఉపాధ్యాయుల గుర్తింపు కార్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేసిన పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏమి అవసరమో గుర్తించి వాటిని సమకూర్చడం కోసము సమస్యలను పరిష్కరించడం కోసము పనిచేస్తుందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సాధించబడ్డ సమస్యలన్నీ పిఆర్టియు ద్వారానే సాధ్యమైనాయని భవిష్యత్తులోనూ అపరిస్కృత సమస్యలను పరిష్కరించడం కోసం సంఘం పనిచేస్తుందని అన్నారు. పాల్గొన్న మండల విద్యాధికారి మాధవి పెద్దజట్రం,ఉట్కూరు,చిన్నపోర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గౌరమ్మ, కుసుమ, సత్యనారాయణలు మాట్లాడుతూ పిఆర్‌టియుటిఎస్ ద్వారానే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారము అవుతున్నాయని అన్నారు. అదేవిధంగా సంఘపక్షాన ఉపాధ్యా యులకు గుర్తింపు కార్డులను అందజేయడం అభి నందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు గుర్నాథ్,పద్మావతి ఉపాధ్యాయులు సత్యపాల్,విక్టర్ పాల్, రవికుమార్, ఆనంద్,రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తీర్చాలని కలెక్టర్‌కి వినతిపత్రం

**– అందించిన మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్**



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 జనంసాక్షి
వనపర్తి పట్టణంలో ని,33 వ వార్డులో రానున్న వేసవికాలం ను దృష్టి లో ఉంచుకొని, మంచినీటి సమస్య రాకుండా చూడాలని అదనపు కలెక్టర్‌కి మాజీ కౌన్సిలర్ ఉంగులం తిరుమల్ వినతి పత్రం అందించారు. 33వ వార్డులో ఆర్టీసీ గోపి, ఇంటి ముందు మాజీ కౌన్సిలర్ గొడుగు బుచ్చమ్మ ఇంటి పక్క నుండి కర్రన్న మేస్త్రి ,ఇంటి లైన్ ప్రాంతంలో మంచినీటి ఎద్దడి ఉన్నదని, అదే ప్రాంతంలో ఇదివరకే బోరు డ్రిల్లింగ్ చేసుకుని ఉందని, అందులో 1 హెచ్ పి మోటార్ బిగించి, ఇంటర్నెట్ పైప్ లైన్ కనెక్షన్ చేస్తూ, వార్డు ప్రజలకు వేసవికాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ లోకల్ బాడీ కలెక్టర్ యాదయ్య కి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. కలెక్టర్ స్పందించి వెంటనే తగిన ఏర్పాటు చేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన అదన పు ఎస్పీనీ అభినందించిన జిల్లా ఎస్పీ

అదనపు ఎస్పీకి గోల్డ్ మెడల్ అందజేసి హృదయపూర్వక అభినం దనలు తెలిపారు.జోగులాంబ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ నారాయణపేట జిల్లాకు స్వర్ణ పతకాన్ని తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.క్రీడా రంగంలో పోలీస్ అధికారులు రాణించడం జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని, విధుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభ చాటడం ఇతరులకు స్ఫూర్తిదాయక మని ఎస్పీ తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ తరఫున అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్ కి జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది శుభా కాంక్షలు తెలియజేస్తూ, భవి ష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని రక్షించండి : మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మద్దిలేటి

వీపనగండ్ల, ఫిబ్రవరి 24 (జనం సాక్షి ).

వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో లోని ప్రభుత్వ భూమి కబ్జా గురించి కలెక్టర్ కు వనపర్తి జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేటి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మాల మహానాడు వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేటి మాట్లాడుతూ వీపనగండ్ల మండలం కొత్తగా ఏర్పడిన సంవత్సరం 1985 వ సంవత్సరంలో కొందరు రైతులు ఎస్సీ, బీసీ, ఓసీలు కలిసి కొత్త మండలం అయినటువంటి వీపనగండ్ల లో గవర్నమెంట్ ఆఫీసులు గవర్నమెంట్ కార్యాలయాలు నిర్మించుట కొరకు సర్వే సంఖ్య 721లో 16 ఎకరాల 20 గుంటల భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి ఇచ్చారు.ఈ భూములలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుటకు కొరకు మాత్రమే కేటాయించినట్లు గుర్తు చేశారు.ఈ భూమిలో కొందరు రాజకీయ నాయకుల అండదండలు చూసుకొని సరిహద్దులు ఏర్పరచుకుంటూ ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని అన్నారు .ప్రభుత్వ భూముల్లో ఆక్రమణదారులు సరిహద్దులు ఏర్పరచుకుంటున్నాగా అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉందని ఎద్దేవ చేశారు.ఈ సమస్య పైన కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని అన్నారు.భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని రక్షించాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినట్లుగా తెలిపారు.వినతి పత్రం పైన స్పందించిన కలెక్టర్, ఆర్డిఓ త్వరలోనే గ్రామంలోని భూ కబ్జాకు గురైన భూమిని పరిశీలిస్తానని చెప్పినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూర్గుల నాగరాజు,బిజ్జ వెంకటేష్, అన్నదాసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను వేగంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి23 జనంసాక్షి : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## భూభారతిపై తహసిల్దార్‌లు ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 జనంసాక్షి

రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, రాబోయే వారంలోగా పూర్తి స్థాయిలో దరఖాస్థుల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి పెండింగ్ దరఖాస్తుల స్థితిగతులపై అన్ని మండలాల తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, రాబోయే వారంలోగా పూర్తి స్థాయిలో దరఖాస్థుల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని ఆదేశించారు. రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరుగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై తహసీల్దార్ లు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు. రాబోయే వారంలోగా "జీరో పెండెన్సీ" లక్ష్యంతో పనిచేయాలని, దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయం పర్యవేక్షిస్తుందని, ఫైళ్ల కదలికపై నిరంతరం మానిటరింగ్ ఉంటుందని తెలిపారు.

కొన్ని మండలాల నుంచి ఆన్‌లైన్లో ఫైల్స్ తమ వద్దకి వస్తున్నాయని, కాని భౌతిక ఫైళ్లు కార్యాలయాలకు చేరడం లేదని, ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే కొత్త మండలాల్లో




తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్ ఐ ఆర్ లో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియలో వెంకబడిన మండలాల్లో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూఖీమ్య నాయక్, ఏ ఓ బాను ప్రకాష్, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 'సీఎం కప్'

పురుషుల విభాగంలో వనపర్తి జట్టు రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 39-16 పాయింట్ల తేడాతో వనపర్తి జట్టు విజయం సాధించి మొదటిస్థానం లో నిలిచింది. మూడవ స్థానం కోసం జరిగిన పోటీలో గద్వాల జట్టు వర్సెస్ మేడ్చల్ జట్ల మధ్య జరిగిన పోరులో 39-32 పోయింట్ల తేడాతో గద్వాల జట్టు మూడవ స్థానం కైవసం చేసుకుంది. విజేతలకు బహుమతులతో పాటు మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు ఒక లక్ష,రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 75 వేలు,మూడవ స్థానంలో నిలిచిన జట్టుకు 50వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి శెట్టి వెంకటేష్,జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస, వైస్ చైర్మన్ శైవి రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, చంద్రకాంత్ గౌడ్,నీల గౌడ్,రహీం పటేల్,కట్ట సురేష్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని పిడి,పిఈటి లు నాయకులు, కార్యకర్తలు వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

## ప్రజావాణి బలోపేతానికి నోడల్ అధికారి

ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల ప్రజావాణి బలోపేతానికి నోడల్ అధికారి నీ నియమిస్తాం అన్నారు.



నిజాంపేట ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై...దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు.

వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. నేటి నిజాంపేట్ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు. అనంతర తహసిల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన చేశారు. స్థలం లో తహసిల్దార్ కార్యాలయం అని బోర్డు ఏర్పాటు చేయాలని, స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనీవాస్ ఎంపీడీవో రాజా రెడ్డి మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణికి 29 ఫిర్యాదులు

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23(జనం సాక్షి):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 29 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లోని సమస్యలు పరిష్కరించాలి

**అమరచింత ఆత్మకూరు**

**జనం సాక్షి ఫిబ్రవరి 23**

మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం సమావేశం ఏర్పరచుకొని మున్సిపాలిటీ సిబ్బందితో పరిచయ చేసుకొని మున్సిపాలిటీ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని పలు వార్డు కౌన్సిలర్లు ఈ సమావేశం మాట్లాడారు. ఈ సమావేశంలో ఒకటి నుండి 10 వార్డుల మున్సిపాలిటీ కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బందిని కోరారు. మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ నాగమణి వైస్ ప్రెసిడెంట్ నల్గొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చే విధంగా అడుగులు వేద్దాం. ఆత్మకూరును అభివృద్ధి దిశగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలు డబ్బులు టాక్సీల రూపకంగా మన మున్సిపాలిటీకి చెల్లిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్ వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



10,683 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, అందులో 5,264 మంది బాలురు, 5,394 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలోని 257 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల మరియు ఇతర మాధ్యమాల పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు వివరించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, తిరిగి పరీక్షా కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్‌కు పరీక్షా సామగ్రి తరలింపులో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖను సూచించారు. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు, జవాబు పత్రాలను భద్రంగా తరలించేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డిఎస్పి శ్రీనివాసులు,డిఇఓ రమేష్ కుమార్, డిపిఓ శ్రీరాములు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవి కుమార్, ఏసీ రాజశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 123 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి , ఫిబ్రవరి 23( జనం సాక్షి)**
జిల్లాలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్
పి. ప్రావీణ్య ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24,657 మంది విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షలకు హాజరుకానున్నారని, వీరి కోసం 123 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందుగానే చేరుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేసి, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయం తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతి కేంద్రంలో ఫుల్ టైమ్ స్కావెంజర్‌ను నియమించి మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపాలని ఆర్‌టీసీ అధికారులకు సూచించారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్

**ఎంఈఓలు పరీక్షా కేంద్రాలను పరిశీలించాలి**

ఎంఈఓలు పరీక్షా కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలన్నారు.ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అత్యంత బాధ్యతతో నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందురామ్, డీఎంఅండ్ హెచ్‌ఓ డా. వసంత్ రావు, పోలీస్, ఆర్‌టీసీ, పోస్టల్, విద్యుత్, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 జనంసాక్షి**
మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.పదో తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యా హ్నం 12.30 గంటల వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 7,228 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 37 మంది సూపర్డెంట్లు, 37 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు పరీక్షల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా పూర్తయ్యేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నిర్ణీత సమయానికి విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను సెంటర్లలో నియమించాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్న పత్రాలు, అన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని సూచించారు. కేంద్రాలలోకి సెల్ఫోన్లను అనుమతించకూడదన్నారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిఇఓ అబ్దుల్ ఘని, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అన్నదాతల .. నిరసన

పాపన్నపేట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : సమయానికి యూరియా అందుబాటులో ఉండడం లేదని అన్నదాతలు రోడెక్కారు. సోమవారం మెదక్ - బొడ్మట్ పల్లి ప్రధాన రహదారి పై పాపన్నపేటలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లో యూరియా బుక్ చేసుకుందామని చూసే లోపే నిమిషాల వ్యవధిలో యూరియా ఖాళీ అవుతోందని,దీంతో తమకు యూరియా దొరకడం లేదని రైతులు వాపోయారు. తహసీల్దార్ సతీష్ కుమార్,ఏవో శ్రీనివాస రాజు,పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని అన్నదాతలకు నచ్చ చెప్పి నిరసన విరమింపజేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




మహబూబ్ నగర్ అర్బన్, ఫిబ్రవరి 23(జనం సాక్షి ): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 87 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, ఆర్డీఓ నవీన్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.

## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ

**- గట్టు ఎంపీడీవో చెన్నయ్య**

గట్టు, ఫిబ్రవరి 23 జనం సాక్షి
గట్టు మండల కేంద్రంలోని సోమవారం రైతు వేదికలో వివిధ గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య మాట్లాడుతూ తేదీ 23-02-2026 నుండి 27 -02-2026 వరకు గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు విధులు బాధ్యతల గురించి ఐదు రోజులు ఉదయము 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ శిక్షణకు వచ్చే ప్రతి వార్డు సభ్యులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. వార్డు సభ్యుల శిక్షణకు వచ్చే వార్డు సభ్యులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావలెను అని ఎంపీడీవో చెన్నయ్య తెలిపారు. సోమవారం జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో వార్డుసభ్యుల యొక్క విధులు మరియు బాధ్యతలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంపీడీవో చెన్నయ్య, ఎంపిఓ రవికుమార్, గట్టు సర్పంచ్ నాగరాజు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం : సీఐ

అల్లాదుర్గం ఫిబ్రవరి 23 (జనంసాక్షి)
మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని అల్లాదుర్గం సీఐ రేణుకా రెడ్డి అన్నారు. సోమవారం 161 జాతీయ రహదారి పై నిర్వహించిన రెండవ విడత అలైవ్,అరైవ్ కార్యక్రమంలో జాతీయ రహదారి పై ప్రయాణించేటప్పుడు 40,60,80, స్పీడుతో వెళ్ళే వాహన చోదకులు ఏ ఏ లైన్ లో ప్రయాణించాలో వాహన దారులకు ఆమె అవగాహన కల్పించారు. అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడంవలన ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని హెల్మెట్ , ధరించక



పోవడంతో మృతుల సంఖ్య పెరుగు తుందన్నారు. ఎస్సై శంకర్,పోలీస్ సిబ్బంది, నేషనల్ హైవే వాహనదారులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

## డీఈఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 23(జనంసాక్షి): విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకుని తమ చుట్టూ జరుగుతున్న విషయాలను పరిశోధనా దృష్టితో పరిశీలించాల్సిన అవసరం ఉందని డీఈఓ, రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నాగర్కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన భౌతిక--రసాయన శాస్త్ర జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్‌ను వినోదానికి మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునే సాధనంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఖాన్




అకాడమీ , గూగుల్, యూట్యూబ్ వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవచ్చని చెప్పారు. జిల్లా స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ముగ్గురు విద్యార్థులను డీఈఓ మెమెంటోలు, నగదు బహుమతులతో సత్కరించారు. జడ్పిహెచ్ఎస్ శిరిసవాడకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దీక్షిత మొదటి స్థానం సాధించగా, అదే పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ రెండవ స్థానం పొందారు. జెడ్పిహెచ్ఎస్ బల్మూరు పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కిరణ్ సాగర్ మూడవ స్థానం



సాధించారు. విద్యార్థులకు జ్ఞాపికలను వాసవి క్లబ్, వనిత క్లబ్ నాగర్‌కర్నూల్ అధ్యక్షులు శంభో శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భాస్కర్ రెడ్డి, ఎఫ్‌పిఎస్‌టిడి జిల్లా అధ్యక్షులు ఎం. నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

నవాబ్‌పేట్ ఫిబ్రవరి 23(జనం సాక్షి): గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది జడ్చర్ల నియోజకవర్గంలోనీ ప్రతి తండాకు బీటీ రోడ్డు వేసి, తండాలను అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట్ మండల కేంద్రంలో గిరిజన సోదరులు ఘనంగా నిర్వహించిన సంతుసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో గిరిజన సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజనుల ఆధ్యాత్మిక గురువైన సంతు సేవాలాల్ మహారాజ్ సమాజంలో ఐక్యత, నీతి, సేవా భావం పెంపొందించేందుకు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి తండాకు బీటి రోడ్డు వేసి, తండాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ

**- గట్టు ఎంపీడీవో చెన్నయ్య**

గట్టు, ఫిబ్రవరి 23 జనం సాక్షి : గట్టు మండల కేంద్రంలోని సోమవారం రైతు వేదికలో వివిధ గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య మాట్లాడుతూ తేదీ 23-02-2026 నుండి 27 -02-2026 వరకు గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు విధులు బాధ్యతల గురించి ఐదు రోజులు ఉదయము 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ శిక్షణకు వచ్చే ప్రతి వార్డు సభ్యులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. వార్డు సభ్యుల శిక్షణకు వచ్చే వార్డు సభ్యులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావలెను అని ఎంపీడీవో చెన్నయ్య తెలిపారు. సోమవారం జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో వార్డుసభ్యుల యొక్క విధులు మరియు బాధ్యతలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంపీడీవో చెన్నయ్య, ఎంపిఓ రవికుమార్, గట్టు సర్పంచ్ నాగరాజు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.




## కబడ్డీ పురుషుల జట్టు విజేత వనపర్తి, మహిళల జట్టు విజేత గద్వాల్




**సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ముగింపు సభలో మంత్రి వాకిటి శ్రీహరి**

మక్తల్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)
మక్తల్ లో నాలుగు రోజుల పాటు జరిగిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథి గా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్లో పురుషుల విభాగంలో రంగారెడ్డి జిల్లా జట్టు పై వనపర్తి జిల్లా 20 పాయింట్ల తేడాతో గెలుపొందగా, మహిళల విభాగంలో రంగారెడ్డి జిల్లా జట్టు పై జోగులాంబ గద్వాల జిల్లా జట్టు 5 పాయింట్ల తేడా తో గెలుపొందింది. ఇరు జట్ల మధ్య ఆడుతున్న తీరును మంత్రి శ్రీహరి స్వయంగా వీక్షించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు మక్తల్ లో అంగరంగ వైభవంగా కబడ్డీ పోటీలు జరిగాయన్నారు.

33 జిల్లాల నుండి సుమారు 1200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. మక్తల్ ప్రాంతానికి కబడ్డీ కి అవినాభావ సంబంధం ఉందని తెలియజేశారు. మైదానం మాత్రమే క్రీడలో ఓడినా కూడా మళ్ళీ గెలిచే కసి వచ్చేలా చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు మానసికంగా కుంగి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలు మాత్రమే వీటన్నిటికీ పరిష్కారం చూపగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటమి గెలుపునకు తొలి మెట్టు అని క్రీడాకారులకు సూచించారు. క్రీడలపై ఆశ, శ్వాస ఉంటేనే ఉత్తమ క్రీడాకారులుగా రానిస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచాన్ని వదిలి క్రీడలపై ధ్యాస పెడితే ప్రపంచం మొత్తం మీ వైపు చూస్తుందన్నారు. మక్తల్‌లో రూ.25 కోట్లతో స్టేడియం త్వరలో నిర్మించబోతున్నట్లు మంత్రి తెలియ జేశారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి మక్తల్ కు పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి వారికి హితబోధ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఆటలు ఆడే సమయంలో క్రీడాకారులకు ఏదైనా గాయం అయితే వారికోసం గచ్చిబౌలిలో హాస్పిటల్ నిర్మించనున్నట్లు తెలిపారు. మక్తల్ లో నిర్వహించిన కబడ్డీ పోటీలతో రాష్ట్రంలోనే గొప్ప పేరు వచ్చిందని మంత్రి వెల్లడించారు. నాలుగు రోజుల పాటు క్రీడా కారులకు అన్ని వసతులు కల్పించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కబడ్డీ పోటీలను విజయవంతం చేసిన అధికారులను ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ శెట్టి వెంకటేష్, మాజీ ఎంపీపీ బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బి. గణేష్ కుమార్, జి. నీలప్ప, మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, అలుకూరి పావని, నాయకులు రాజప్పగూడ, ఆనంద్ గౌడ్, బో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 87 ఫిర్యాదులు

**ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ అర్బన్, ఫిబ్రవరి 23(జనం సాక్షి ): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 87 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, ఆర్డీఓ నవీన్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.

## ఆటోని ఢీకొన్న బైక్ ఇద్దరికీ తీవ్ర గాయాలు

అల్లంపూర్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి) ఐజ మండలం బింగిదొడ్డి గ్రామ సమీపంలో ఆటోను ఢీకొన్న బైకు బైక్‌పై వెళుతున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు 108 అంబులెన్స్ ద్వారా గద్వాల్ హాస్పిటల్‌కి తరలింపు గాయ పడిన వారిలో ఒకరు అమ్మాయి ఉంది. పర్ది పురం నుండి గద్వాల్ కు వెళుతుండగా బింగి దొడ్డి సమీపంలో ఆగి ఉన్న ఆటోలు ఢీకొడం తో ఈ ప్రమాదం జరిగిందని ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం



గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 23 (జనం సాక్షి); పౌరులు తమ హక్కులు కాపాడుకునేందుకు, అన్ని రకాల వేధింపుల నుంచి బయటపడడానికి ఉన్న వివిధ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని రెవిన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన పోస్ –2013 చట్టంపై సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ నర్సింగరావు తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోస్ చట్టం 2013లో వచ్చినప్పటికీ సమాజంలో నేటికీ మహిళలపై వేధింపులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వేధింపుల బారిన పడిన బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసినప్పుడే వేధింపులకు పాల్పడిన వారికి శిక్షలు పడి భవిష్యత్తులో ఎవరు కూడా అలాంటి తప్పులు చేయకుండా ఉంటారన్నారు. చట్టం సమర్ధవంతంగా అమలు కావడానికి ఉద్దేశించిన వివిధ కమిటీలను సమర్ధవంతంగా పనిచేసేలా రూపొందించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ నైతిక విలువల గురించి నీతులు చెప్పడమే కాదు వాటిని మనం పాటించినప్పుడే సమాజంలో ప్రతి ఒక్కరూ సంస్కారవంతమైన జీవనాన్ని గడపడానికి అవకాశం ఉంటుందన్నారు. మన ప్రవర్తన,చేసే ప్రతి పని మంచిదై ఉండి భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం పిల్లలు, యువతకు మనం ఏమైనా మంచి విషయాలు చెప్పినప్పుడు కొందరు వినడం లేదంటే అందుకు గల కారణాలపై విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చెడు మార్గాన్ని ఎంచుకున్నప్పుడు కలిగే పరిణామాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని జాగ్రత్తగా ఉంటే ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించిన వాళ్ళమవుతామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ఉద్దేశించిన చట్టాలపై విస్తృతమైన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోస్ చట్టం కట్టుదిట్టంగా అమలు కావడానికి సహకరించేందుకు ఏర్పాటు చేస్తున్న కమిటీలు నిబద్ధతతో పనిచేస్తూ ముందుకెళ్లాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులను సమూలంగా నిర్మూలించేందుకు కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు పిలుపునిచ్చారు. అనంతరం పోస్ చట్టం – 2013 పై రూపొందించిన గోడ పత్రికలను ముఖ్య అతిథులు పలువురు జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద, ఇతర జిల్లా అధికారులు, వివిధ మండలాల తహసిల్దార్లు,వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగురవేస్తే అక్రమ కేసులు పెడతారా?





**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు**


నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి): అఖిల భారత విద్యార్థి పరిషత్ అచ్చంపేట లో జనవరి 26న జాతీయ జెండాను ఎగురవేస్తే అక్రమంగా కేసులు పెడతారా అని ఏబీవీపీ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శ్రీపురం చౌరస్తా దగ్గర ధర్నా అచ్చంపేట ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేసుకుంటూ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ, జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా స్థానికంగా ఉంటున్నటువంటి ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఓర్వలేక స్థానికంగా ఉన్న ఎస్సై, సీఐ పోలీసులతో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్తల శంతన్, పూర్వ ఏబీవీపీ కార్యకర్త శ్రీను నాయక్, 8 మంది కార్యకర్తలపై అట్రాసిటీ కేసు బనాయించి, విద్యార్థి పరిషత్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది. జాతీయ జెండాను ఎగురవేయాలంటే పర్మిషన్ తీసుకొని ఎగురవేయాలని పోలీసులు అనడం సిగ్గుచేటు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ జెండాకు అవమానం జరిగేటుగా ఎగురవేసిన ఎమ్మెల్యే రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి శివ జిల్లాకేలో భరత్ కన్వీనర్ రమేష్, దేవిక, డానియల్, భరత్, జీవన్, విష్ణు, చరణ్, సాయి ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం



పెబ్బేరు ఫిబ్రవరి 23 (జనం సాక్షి)

పెబ్బేరు మున్సిపల్ నూతన పాలకవర్గానికి సోమవారం పట్టణ కేంద్రంలోని శ్రీ నిర్మలాచల రాజయోగ ఆశ్రమ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ముందుగా మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కు బొకేతో సన్మానించి, ఫోటో ఫ్రేమ్ ను జ్ఞాపకార్థకంగా అందజేశారు. అనంతరం వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,4వ వార్డు కౌన్సిలర్ జములమ్మ, 5వ వార్డ్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, 6వ వార్డ్ కౌన్సిలర్ తాటికొండ కృష్ణ, 7వ వార్డ్ కౌన్సిలర్ శివ సాయి, 11వ వార్డు కౌన్సిలర్ యం.డి.పర్వీనా షకీల్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ లకు ఆలయ కమిటీ సభ్యులు సాంప్రదాయంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాజయోగ ఆశ్రమం చాలా సంవత్సరాల నుంచి సేవలందిస్తుందని అన్నారు. "ప్రతి పౌర్ణమి" రోజు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. అలాగే గతంలో సర్పంచ్ గా అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేశారని, మళ్లీ చైర్మన్ గా బాధితుల స్వీకరించి ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ కాశీ విశ్వేశ్వర బాల బ్రహ్మేంద్ర స్వాముల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన పెద్ద విజయ్

మక్తల్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతుని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యకలు. మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జీ ఓ ఎస్ జాయింట్ సెక్రటరీ, పి. యాదగిరి, పటేల్, శ్రీనివాస్, కె. గోవర్ధన్, శేఖర్, పాల్గొన్నారు

# వేసవిలో దాహం తీర్చేందుకు ఏర్పాట్లు



కృష్ణ, ఫిబ్రవరి 23 (జనం సాక్షి ): వేసవి కాలంలో నీటి ఎద్దడిని నివారించడానికి యంకన్న బావి దగ్గర పంచాయితీ సర్పంచ్,వార్డు సభ్యులు కలిసి కొత్త చేతి పంపు ను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు కృష్ణ మండలం కున్సీ గ్రామ పరిధిలోని చెక్ పోస్ట్ దగ్గర ఉన్న బోరింగ్ కు కొత్త పైప్ లు వేసి మరమ్మత్తు లు చేయించారు. పొలాలకు వెళ్ళే రైతులకు సంబంధించిన పశువుల దాహార్తి తీర్చడం కోసం రాగెట్ల కాలువ దగ్గర ఉన్న బోరింగ్ ను కొత్త పైపు లు వేసి ప్రారంభించారు. మనందరి కోసం ఏర్పాటు చేసిన బోరింగ్ ను జాగ్రత్తగా వాడుకోవాలని కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వాడు కోవాలన్నారు. మీకు ఏ సమస్యలున్న సంప్రదించాలని తెలిపారు .మీకోసం మేము పడుతున్న కష్టాన్ని గుర్తిస్తే చాలనీ అన్నారు.

# నూతన కౌన్సిలర్లను సన్మానించిన ఎస్ఎస్కే సమాజ్

నారాయణపేట ఫిబ్రవరి 23(జనం సాక్షి): నారాయణపేట మున్సిపాలిటీలో ఎన్నికైన ఎస్ ఎస్ కే సమాజ్ కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లను సోమవారం శ్రీ సోమావంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ ధూల్ పేట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .నూతన కౌన్సిలర్లు అంబికా శ్రీనివాస్,కే.ప్రభాకర్ ,రాజేష్ ఘూట్ లను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ప్రజలు మీపై పెట్టిన నమ్మక్కన్ని వమ్ము చేయకుండా మీ ద్రుష్టి కి వచ్చిన పనులను పూర్తి చేయని అభివృద్ధి చేయాలని సమాజ పెద్దలు కోరారు. సమాజ్ పెద్దలు నారాయణరావు నగరి,నాగేందర్ మిస్కిన్,సుక్దేవ్, అంబాజీ, రమేష్,రేణుక, నారాయణ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 23 (జనం సాక్షి)
జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యల దిశగా, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువాయే దిశగా పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారము గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించడని జరిగిందనీ, అనంతరం ఫిర్యాదుదారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## అరైవ్ అలైవ్‌తో రోడ్డు భద్రతకు భరోసా



గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 23 (జనం సాక్షి);
తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అరైవ్ అలైవ్' దశ రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తృతంగా కొనసాగుతోంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందిం చబడింది. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ప్రజలకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం,అధిక వేగం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి కారణాల వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు వివరించారు.రోడ్డు ప్రమాదాల వల్ల బాధిత కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు, ప్రమాదాల్లో గాయపడిన వారి అనుభవాలను ప్రజలతో పంచుకుంటూ, జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను ఎలా నివారించవచ్చో స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారనీ ఆయా పోలీస్ స్టేషన్ ల సంబంధిత అధికారులు తెలిపారు.



# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకం

గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 23 (జనం సాక్షి)
గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడానికి సర్పంచులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్‌లో సోమవారం ఐజ, రాజోలి,అలంపూర్, ఎర్రవల్లి,ఇటిక్యాల, మానవపాడు మండలాల సర్పంచులకు ఐదు రోజులపాటు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి




మాట్లాడారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్న అన్ని అంశాలను నూతనంగా ఎన్నికైన సర్పంచులు తెలుసుకొని అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ప్రతి శనివారం ఉదయం 10:00 నుంచి 11:00 గంటల మధ్యన ప్రత్యేకంగా సర్పంచులు తనను కలిసి తమ గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి పై మాట్లాడడానికి అవకాశం కల్పించామన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న సర్పంచులు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరి స్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# అభివృద్ధి కీ శక్తి వంచన లేకుండా కృషి

**- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

శివ్వంపేట ఫిబ్రవరి 23 జనంసాక్షి : గ్రామాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గోమారం గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.30 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో రెండు ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీ నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయని అలాగే ఎస్సీ కాలనీలో అండర్ గౌండ్ నిర్మాణం కోసం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.15 లక్షలు మంజూరు అయ్యా యని చెప్పారు. గోమారం గ్రామంతో పాటు అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకు కృషి చేస్తామని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ హనుమంతరెడ్డి, బిక్షపతి రెడ్డి, కుంట లక్ష్మణ్, వడ్ల బిక్షపతిచారి, గొల్ల చంద్రకళ శ్రీశైలం, గోవర్ధన్ రెడ్డి, గంగిరెడ్డి నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఆక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు

- జనం సాక్షి వార్తకు స్పందించిన అధికారులు
- అధికారులు ఇంకా ఆక్రమణకు గురైన భూమిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలి





వీపనగండ్ల, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల కేంద్రంలో సర్వే సంఖ్య 721 లో 16 ఎకరాల 20 గుంటల భూమి ప్రభుత్వ భూమిగా గుర్తించిన అధికారులు రెవిన్యూ సిబ్బంది పోలీసుల సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. గత రెండు రోజులుగా జనం సాక్షి దినపత్రికలో వెలువడిన ప్రభుత్వ భూమిని రక్షించండి అని శీర్షికతో వెలువడిన వార్త కథనానికి స్పందించిన అధికారులు జెసిబి సహాయంతో,స్థానిక పోలీసుల రక్షణలో అక్రమ నిర్మాణాలను తొలగించారు. స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ భూమిలో ఇంకా అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించి ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని అన్నారు.మండల రెవెన్యూ అధికారి వరలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించారు. బాధితులు కొందరు కక్షపూరితంగా మమ్మల్ని లక్ష్యంగా గురిచేస్తూ తొలగించడం సబబు కాదని, ఇంకా ఆక్రమణకు గురైన భూమిని ప్రభుత్వ అధికారులు పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని చెప్పడం విశేషం. ఈ సమస్య పైన అధికారులు వెంటనే స్పందించి మిగతా భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అన్నారు

## ప్రజావాణికి 64 ఫిర్యాదులు

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 23 (జనం సాక్షి);
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగరావు,ఆర్డిఓ శ్రీనివాసరావు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భాగ్యలక్ష్మి కోళ్ల ఫారం వెంటనే తొలగించాలి

రేగోడు,ఫిబ్రవరి23(జనంసాక్షి)
మెదక్ జిల్లా రేగోడ్ మండల పరిధిలోని లింగంపల్లి శివారులో గల భాగ్యలక్ష్మి కోళ్ల ఫారం తొలగించాలని చుట్టుపక్కల ఉన్న నాలుగు గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు సోమవారం కోళ్ల ఫామ్ వద్ద ధర్నాకు దిగారు.ఈ కోళ్ల ఫారం ఉండడం వల్ల ప్రజలకు చెడు వాసన వల్ల పలు రోగాల బారిన పడుతున్నారని,వర్షం చినుకు పడగానే తీవ్ర దుర్వాసన వస్తుందని దీనివల్ల చుట్టుపక్కల ప్రజలు గాలి పీల్చుకుంటే చెడువాసన రావడంతో ప్రజలు అనాఆరోగ్యం పాలు అవుతున్నారని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ధర్నాలో దళిత సంఘాల ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి బసవరాజ్ దోసపల్లి గ్రామ



సర్పంచ్ అమరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీ అంజయ్య, ఉప సర్పంచ్,నాయకులు ప్రవీణ్ నరసింహులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 25 నుండి మార్చి 3 వరకు మెకానికల్ జాతీయ బగ్గిలా పోటీలు

జనంసాక్షి ఫిబ్రవరి23 నర్సాపూర్ భరత్ పెట్రోలియం యొక్క స్పీడ్, హై పెర్ఫార్మెన్స్ పెట్రోల్ ద్వారా స్పాన్సర్ చేయబడిన మెకానికల్ బాజా సే ఇండియా 2026 పోటీలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 3, 2026 వరకు నర్సాపూర్ లోని బి. వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరగనుంది. 2007లో ప్రారంభమైన బాజా బాజా సే ఇండియా పోటీలు, ఆటోమొబైల్ ఇంజినీరింగ్ రంగంలో అండర్గ్రాడ్యుయేట్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం ప్రారంభించబడింది. విద్యార్థులు స్వయంగా ఒక ఆల్-టెరైన్ వాహనం ను డిజైన్ చేయడం, తయారు చేయడం, పరీక్షించడం వంటి సమగ్ర ప్రక్రియలో పాల్గొంటారు. ప్రస్తుతం 19వ ఎడిషన్లోకి ప్రవేశించిన ఈ పోటీ, తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాన్ని పరిశ్రమ అవసరాలతో అనుసంధానించే అత్యంత ప్రాముఖ్యత కలిగిన అనుభవాత్మక వేదికగా నిలిచింది.

శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 51 జట్లు, 1500కి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారు. సాంకేతిక పరిశీలనలు, స్టాటిక్ ఈవెంట్స్, డైనమిక్ ఈవెంట్స్ ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకత, జట్టు పనితనం, ప్రాయోగిక సమస్యల పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు.

ఈ కార్యక్రమ ముఖ్యంగా ఫిబ్రవరి 25 న రిజిస్ట్రేషన్, వాహనాల అన్లోడింగ్, ప్రెస్ మీట్, ప్రారంభోత్సవం, టెక్నికల్ ఇన్స్పెక్షన్, బ్రేక్ టెస్ట్, సేల్స్ ప్రెజెంటేషన్, మాన్యుఫాక్చరింగ్ ఎక్సలెన్స్ ఈవెంట్స్.ఫిబ్రవరి 26న డిజైన్, సీఏఈ



ద్రోణాచార్య, వాలిడేషన్ ఈవెంట్స్; యాక్సిలరేషన్, స్లెడ్ పుల్ వంటి డైనమిక్ పరీక్షలు. తదుపరి రోజుల్లో ఖర్చు సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్, మాన్యువరబిలిటీ వంటి విభాగాల్లో పోటీలు కొనసాగుతాయి. పరిశ్రమ నిపుణులతో ప్రత్యేక ప్యానెల్ చర్చ నిర్వహించబడుతుంది.

ఎండ్యూరెన్స్ ఈవెంట్ ఒ వాలెడిక్టరీ: మార్చి 1, 2026న నాలుగు గంటల ఎండ్యూరెన్స్ రేస్ నిర్వహించబడుతుంది. ఇది అత్యంత ఉత్కంఠభరితమైన వీల్-టు-వీల్ పోటీగా ఉండి, కఠినమైన ట్రాక్లపై వాహనాల స్థైర్యం, నాణ్యతను పరీక్షిస్తుంది. అనంతరం బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది. మార్చి 2, 3 తేదీల్లో హెచ్ఆర్ మీట్ నిర్వహించబడుతుంది. ఇందులో ఆటోమొబైల్ సంస్థల ప్రతినిధులు విద్యార్థులతో పరస్పర చర్చలు జరిపి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తారు.

బాజా సే ఇండియా గురించి విద్యార్థులు కేవలం వాహనాన్ని డిజైన్ చేయడమే కాకుండా, ఉత్పత్తి అభివృద్ధి పూర్తి చక్రాన్ని అనుభవించాలి అనే తత్వంతో 19 సంవత్సరాలుగా ఈ పోటీ కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం 5,500కు పైగా విద్యార్థులు, 200కు పైగా పరిశ్రమ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రస్తుతం ఈ పోటీ ఎం బాజా, ఈ బాజా ఎలక్ట్రిక్, హెచ్ బాజా హైడ్రోజన్, సిఎన్జి, ఏ బాజా ఆటోనమస్, వంటి విభాగాల్లో నిర్వహించబడుతోంది.

బీవీఆర్ఐటీ 1997లో స్థాపించబడిన స్వయం ప్రతిపత్తి గల ఇంజినీరింగ్ కళాశాల ఈ సంస్థ గతంలో ఎలక్ట్రికల్ బాజా సే ఇండియా 2024 మరియు 2025 ఎడిషన్లను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం మెకానికల్ బాజా సే ఇండియా 2026ను ఆతిథ్యం ఇస్తూ, దక్షిణ భారతదేశంలో మూడు వరుస ఎడిషన్లను నిర్వహించిన ఏకైక సంస్థగా నిలిచింది. క్యాంపస్లో ప్రత్యేకంగా నిర్మించిన ఏటీవీ ట్రాక్ మరియు గో-కార్టింగ్ ట్రాక్లు ఉండి, సస్పెన్షన్, బ్రేక్, యాక్సిలరేషన్, మాన్యువరబిలిటీ పరీక్షలకు అనువైన సదుపాయాలు కలవు. భారతదేశంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో అరుదుగా లభించే ఆటోమొబైల్ పరీక్షా మౌలిక సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

# “ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం”

**35 వసంతాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 23 : చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1991-1992వ సంవత్సరపు పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం గ్రామంలోని స్థానిక పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అందరికీ జ్ఞాపికలను అందజేశారు. 35 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని తనివి తీరా ఆనందించారు. వారికి చదువు చెప్పిన గురువులను ఎంతో ఆప్యాయంగా పిలుచుకొని గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపుగా 50 మందికి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# స్వయం ప్రతిపత్తి హోదాతో విద్యాభివృద్ధికి మైలురాయి



**ఆటోనమస్ హోదా జిల్లాకే గర్వకారణం**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి హోదాపై అదనపు ఎస్పీ హర్షం**

**జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (జనం సాక్షి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా రావడం విద్యాభివృద్ధికి మైలురాయి అని జిల్లా అదనపు ఎస్పిఎస్. మహేందర్ అన్నారు.

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నుంచి స్వయంప్రతిపత్తి (ఆటోనమస్) హోదా మంజూరుకావడం పట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ శు భసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ నాయకత్వంలో కళాశాల అధ్యాపక బృందం అదనపు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ స్వయంప్రతిపత్తి హోదా సాధించడం జిల్లాలో ఉన్నత విద్యాభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. యూజీసీ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కళాశాల విద్యా నాణ్యత, పరిశోధన రంగాల్లో సాధించిన పురోగతికి ఈ హోదా నిదర్శనమని పేర్కొన్నారు. ఆటోనమస్ హోదా ద్వారా విద్యార్థులకు కాలానుగుణంగా పాఠ్యాంశాల రూపకల్పన, నూతన కోర్సుల ప్రవేశం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాల్లో కళాశాలకు మరింత స్వేచ్ఛ లభిస్తుందని తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధన అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాల అధ్యాపక బృందం నిరంతరం చేసిన కృషి అభినందనీయమని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ గారితో పాటు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శరత్ రెడ్డి, సిఎస్ఆర్ ఫండ్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగేందర్ రావు, గణిత శాస్త్ర విభాగాధిపతి పి. వెంకటేశ్వర్లు సహా అధ్యాపకులను అదనపు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టం-2018 పై అవగాహన

**రెండవ విడత లో 68 మందికి శిక్షణ**

**చౌటకూర్ ఎంపీడీవో శంకర్**

సంగారెడ్డి, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) : గ్రామపంచాయతీలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వాడు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టం 2018, అలాగే వాళు సభ్యుల విధులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని చౌటకూర్ ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మండలంలో 8 గ్రామపంచాయతీలకు సంబంధించిన 68 మంది వార్డు సభ్యులకు రెండవ బ్యాచ్ లో మొదటిరోజు రైతు వేదిక లో అవగాహన కార్యక్రమం నిర్వహించమన్నారు. నలుగురు మాస్టర్ ట్రైనర్లతో వాడు సభ్యులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ట్రైనింగ్ అనంతరం వార్డు సభ్యులు తమ తమ గ్రామాలను ఆదర్శంగా తీర్చుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే.శంకర్ ఎంపీఓ సువర్ణ, మాస్టర్ ట్రైనర్లు క్రిస్టఫర్, వసంత్ కుమార్ , బి పాండు , ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నిరసన



మెదక్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి): మెదక్ జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి పై సోమవారం నిరసన వ్యక్తం చేశారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ని అక్రమంగా అరెస్టు చేసిన కారణంగా, కామారెడ్డి జిల్లాలో బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల దాడికి ప్రయత్నించిన కారణంగా తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సతీష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, వార్డు కౌన్సిలర్లు ఇప్ప అఖిల భరత్, పబ్బ రాజమణి లక్షణ్, మెదక్ మండల అధ్యక్షురాలు మరియు సర్పంచ్ బెండె వీణ, జిల్లా నాయకులు లోకేష్, శివ, మల్లేశం, జనార్ధన్, మధుసూదన్, వేణు, ప్రభాకర్ యువమోర్చా నాయకులు బబ్లు, బంటి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వరిగుంతంలో మహిళా సమైక్య భవనం భూమి పూజ

కొల్చారం, ఫిబ్రవరి 23 (జనం సాక్షి): ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్లగల్ల యోహన్, ఉప సర్పంచ్ బాంచ వీరేశంలు అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మంజూరు అయినవి అని తెలిపారు. మహిళ సమాఖ్య భవన నిర్మాణం కోసం సర్పంచ్ పుట్లగళ్ల యోహన్, ఉప సర్పంచ్ బాంచ వీరేశం వార్డు సభ్యులు గ్రామ పెద్దలు భూమి పూజ చేసి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ అక్కం గారి శ్రీధర్ గౌడ్, ఎండి సాజిత్ ఖాన్, ఏ.ఈ మారుతి,సిసి చోటే మియా, మహిళ సమైక్య అధ్యక్షురాలు తిమ్మగళ్ల జ్యోతి, మాజీ అధ్యక్షురాలు కమ్మరి జ్ఞానేశ్వరి, వివోఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఎంపీని కలిసిన తూప్రాన్ బీజేపీ కౌన్సిలర్లు

తూప్రాన్, ఫిబ్రవరి 23,( జనం సాక్షి): తూప్రాన్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున విజయం సాధించిన ముగ్గురు కౌన్సిలర్లు సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం.రఘునందన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. భారతీయ జనతా పార్టీకి చెందిన 2వ వార్డు కౌన్సిలర్ చందా అశోక్, 7వ వార్డు కౌన్సిలర్ మన్నె నర్సింలు, 10వ వార్డు కౌన్సిలర్ బొల్లం సత్యనారాయణలు తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్న జానకిరామ్ గారితో కలిసి ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు ఎంపీ రఘునందన్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎంపీ ఆకాంక్షించారు.

## గ్రామీణ కూలీలు .. సద్వినియోగం చేసుకోవాలి



పాపన్నపేట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : జాతీయ ఉపాధి హామీ పనులను అర్హులైన గ్రామీణ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు నరేందర్ గౌడ్ సూచించారు. సోమవారం పాపన్నపేట పాత చెరువు సమీపంలో ఉపాధి హామీ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పరి రమేష్, ఉపసర్పంచ్ సద్దామ్ హుస్సేన్ పాల్గొన్నారు.


## ఐజకు ఫైర్ స్టేషన్ మంజూరు చెయ్యాలి

**– అఖిలపక్ష కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం**

అల్లంపూర్ ఫిబ్రవరి 23(జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదం 5 కోట్ల రూపాయలు కంటే ఎక్కువ నష్టానికి దారితీసింది. అయితే ఇలాంటి సంఘటనలు ఐజ మండలం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో చాలా అగ్ని ప్రమాదాలు జరిగాయి. కానీ ఆస్తి నష్టం జరగకుండా కాపాడలేకపోయాం. దీనికి కారణం ఐజ పట్టణంలో ఫైర్ స్టేషన్ లేకపోవడమే. ఫైర్ స్టేషన్ కోరిక డిమాండ్ ఇప్పటిది కాదు కొన్ని సంవత్సరాల దగ్గర నుంచి ఐజ మండలంలోని ప్రజా సంఘాలు, అఖిలపక్ష కమిటీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కుల సంఘాలు ఆవేదనతో కూడిన అభ్యర్థనలు ముఖాముఖి, వ్రాతపూర్వకంగా చాలా సార్లు కలెక్టర్ గారికి స్థానిక పాలకులకు ఎన్నోసార్లు వినీత్ పత్రాలు ఇచ్చాము లాభం లేకుండా పోయింది. ఐజ మండలం గద్వాల తాలూకాలో ఉన్నప్పటి నుండి ఐజ మండలము అలంపూర్ నియోజకవర్గంలో కలిసి ఎస్సి నియోజకవర్గం అయిన దగ్గర నుండి కూడా ప్రజలు ఈ డిమాండ్ ని కోరుతూనే ఉన్నారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులు తప్పకుండా ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తామని చెప్పి ప్రజల ఓట్లు వేయించుకున్నారే తప్ప నేటి వరకు వాటిని అమలుపరిచే విషయంలో వెనుకబాటు ఉందని మేము ఆవేదన పడుతున్నాం. ఐజ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఉండడం వల్ల ఐజ మండలమే కాక చుట్టూ ఉన్న మండలాలు మల్దకల్, గట్టు, వడ్డేపల్లి, రాజోలి మండలాలకు అనువుగా ఉంటుందని అధికారులు గుర్తించాలని మా యొక్క డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రజా సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు నాయకులు పాల్గొన్నారు.




# స్వయం ఉపాధే లక్ష్యంగా యువత అడుగులు



జడ్చర్ల, ఫిబ్రవరి 23 (జనంసాక్షి): యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధే లక్ష్యంగా అడుగులు వేయడం అభినందనీయమని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. సోమవారం 9వ వార్డు విజయనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ షాప్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, కాంగ్రెస్ నాయకులు కోనేటి నరసింహులు, కమలం శేఖర్, అర్షద్, సూర్య చౌహాన్ పాల్గొన్నారు. షాప్ యజమానులు వెంకటేష్ యాదవ్, రామ్మోహన్, దుర్వా రవి, చికూరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# చౌపాల్ అవేర్నెస్ ప్రోగ్రాం

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 23 జనం సాక్షి.

ముఖ్యంగా మన శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ని (కామన్ హాల్) సామూహిక భవనంలో 24/02/2026 నాడు ఉదయం 10 గంటలకు జరిగే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్టర్ టెక్స్టైల్ వారి ఆధ్వర్యంలో/ జరగబోయే హస్తకళల పనులు చేసేవారు ఎవరైతే ఉంటారో,కుమ్మరి/ కమ్మరి /వడ్రంగి /చెప్పులు కుట్టేవారు /కుండలు చేసేవారు /గోల్డ్ స్మిత్/ హ్యాండ్ ఎంబ్రాయిడరీ వర్క్/మగ్గం వర్క్/ చేసేవారు ఫ్యాషన్ డిజైనింగ్ /పెయింటింగు రాతిపై డిజైన్ చేసేవారు/ పూసలు అల్లేవారు గాని ఇంకా మహిళలు,చేతివృత్తులు కుట్టుశిక్షణ ఆర్ట్ లో/ ప్రింటింగ్ గాని పూసలు అల్లడం /గాని చెవుల రింగులు/ గాని రబ్బర్ బ్యాండ్స్ /కానీ ఇట్లాంటివి తయారు చేసే నైపుణ్యమున్న ప్రతి ఒక్కరికి కూడా ఈరోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు గుర్తించి ఒక ఐడి కార్డ్ ఇస్తున్నారు, దాని ద్వారా మనకు ఎన్నో లాభాలు జరుగుతాయి అనానరు.

అంతేకాకుండా ఈ హ్యాండ్ క్రాఫ్ట్ డిపార్ట్మెంట్ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి మనకి ఏమేం లాభాలు ఉన్నాయో, చౌపాల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ ద్వారా ఈ చక్కటి కార్యక్రమం ఈసారి మన శ్రీరంగాపూర్ లో 24/02/2026 నాడు నిర్వహిస్తున్నారు.

శ్రీరంగాపూర్ లో ఉన్న మహిళలు/పురుషులు గాని ఎవరైతే చేతి వృత్తుల వాళ్ళు ఉన్నారో 100 మందికి ఆర్టిజన్ కార్డులు ఇస్తామని ఏడి మేడం చెప్పడం జరిగింది.

అందరు కూడఆధార్ కార్డు జిరాక్స్ /రెండు ఫొటోస్/బ్యాంక్ పాసుబుక్ / మొదటి పేజీ జిరాక్స్ తీసుకొని రాగలరు మనకొక వారంలోపు అందరికీ ఐడికార్డ్స్ వస్తాయి,ఆ కార్డ్స్ ఉంటే మళ్ళీ మీకు రేపు మా స్ఫూర్తి ప్రాజెక్టులో ఉపాధిగాని చక్కటి ఎన్నో కార్యక్రమాలు ఉంటాయి.కాబట్టి ఇట్టి మంచి అవకాశాన్ని మన శ్రీరంగాపూర్ గ్రామం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ కూడా ఎవరైతే చేతి వృత్తుల వాళ్ళు ఉన్నారో అందరూ కూడా వినియోగించుకోవాలని కోరుకుంటున్నారు.



# పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ

**– శ్రీరంగాపురం గ్రామ సర్పంచ్ ముంత మద్దిలేటి**

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 23 జనం సాక్షి.

నేడు శ్రీ రంగాపురం మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధుల నుంచి వచ్చిన నిధులతో బస్సు స్టాండ్ సమీపంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం భూమి పూజ చేసిన శ్రీ రంగాపురం గ్రామ సర్పంచ్ ముంత మద్దిలేటి మరియు అధికారులు. వారితో పాటు అధికారులు ఎంపీడీవో హరి నారాయణ,సురేందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సతీష్ , చింతలయ్య, ఆంజనేయులు రాము,లక్ష్మణ్,రాజు,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల పనితీరుపై కేంద్ర పరిశీలకురాలి సమీక్ష

పథకం కింద అమలవుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల విద్యా నాణ్యతను పెంపొందించేందుకు , వారి అభ్యాస అనుభవాన్ని మెరుగుపరిచేందుకు కళలు, హస్తకళల ప్రోత్సాహం, సైన్స్ మరియు మ్యాథ్స్ సర్కిల్స్ నిర్వహణ, బాలల భద్రతా చర్యలు, పరిశ్రమల సందర్శనలు, క్విజ్ పోటీలు, వృత్తి విద్య కోసం అవసరమైన సామగ్రి కొనుగోలు, క్రీడా కార్యక్రమాలు మరియు వార్షిక క్రీడోత్సవాలు నిర్వహించడం, స్మార్ట్స్ ఉ గ్రైడ్స్ అమలు, సామాజిక-భావోద్వేగ అభ్యాస కార్యక్రమాలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం ప్రత్యేక చర్యలు, విద్యలో వెనుకబడిన విద్యార్థుల కోసం కృత్రిమ మేధస్సు ఆధారిత అభ్యాస విధానాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలల్లో ఉత్తమ పద్ధతులు అమలు చేస్తూ ఆదర్శవంతమైన విద్యాసంస్థలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర పరిశీలకురాలు ఫరీదా మహ్మద్ నాయక్ మాట్లాడుతూ, తన సందర్శనలో కొన్ని పాఠశాలలలో లోపాలను గుర్తించానని అన్నారు. కొన్ని పాఠశాలల్లో సరైన మరుగుదొడ్లు, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులు లేవని, చేతులు కడుక్కునే విధానం కచ్చితంగా అమలు కావడం లేదని, బాలికల మరుగుదొడ్లలో డస్ట్‌బిన్లు లేవని సూచించారు. గ్రంథాలయాల్లో ప్రేరణాత్మక , స్ఫూర్తిదాయక పుస్తకాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. తరుచుగా తనిఖీ అధికారులు చేసిన సూచనల రికార్డులు, విద్యార్థుల ఆరోగ్య పరీక్ష రికార్డులు, పాఠశాల నిర్వహణ కమిటీ సమావేశాల వివరాలు సరైన విధంగా నిర్వహించడంలేదని గమనించాలని అన్నారు. ఖర్చుల బిల్లులు అధికారుల సంతకాలతో ధృవీకరించబడలేదని కూడా పేర్కొన్నారు అనంతరం ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం అమలు తర్వాత వచ్చిన మార్పుల గురించి ప్రశ్నించగా, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, అభ్యాసంపై ఆసక్తి , ఉత్సాహం



పెరిగిందని తెలిపారు. క్రీడా రంగంలో జాతీయ స్థాయి వరకు విద్యార్థులు పాల్గొనే స్థాయికి ఎదిగారని, సైన్స్ మరియు గణిత విషయాల్లో అవగాహన మెరుగుపడిందని,10 వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పురోగతి సాధించామని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ, కేంద్ర పరిశీలకురాలు సూచించిన లోపాలను గమనించి తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బోధనా నాణ్యతను మరింత మెరుగుపరచడం, డిజిటల్ బోర్డుల వినియోగంలో ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించడం అవసరమని పేర్కొంటూ, వేసవి కాలంలో సామర్థ్యవృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకాధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంఈఓలు తరచూ పాఠశాలలను సందర్శిస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఈఓ ప్రవీణ్ కుమార్,రాష్ట్ర సమన్వయ అధికారి, ఏ.డి జనార్ధన్ రావు,రాష్ట్ర సియమ్ఓ సచ్చిదానంద రెడ్డి, ఏఎంఓ డి. శ్రీనివాస్, జి.సి.డి.ఓ అస్రా ఖాద్రి పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు



### - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత


గద్వాల టౌన్ ఫిబ్రవరి 23 జనంసాక్షి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నేడు రైతు సంఘర్షణ సభకు ముఖ్య అతిధిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం15 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టిందనీ,ప్రజల కోసం కొత్త ఆయుధాన్ని సిద్ధం చేస్తున్న ఆ ఆయుధం మీ చేతిలో రాజకీయ అస్త్రమవుతదనీ జోష్యం చెప్పారు.రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడుదనీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు.నడిగడ్డ సీడ్ పత్తి రైతులకు వారంలోగా బకాయిలు చెల్లించాలనీ డిమాండ్ చేసారు.లేదంటే రైతులందరితో కలిసి గద్వాల్ నందు దీక్ష చేపడతమన్నారు.నడిగడ్డ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేస్తే కాంగ్రెస్ కూడా అన్యాయం చేస్తోందనీ ఏద్దేవా చేసారు.నన్ను బీఆర్ఎస్ సస్పెండ్ చేస్తే వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా రాజకీయాలో నియత్ ఉండాలన్నారు.నియత్ ధైర్యం ఉంటే గద్వాల్ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలనీ డిమాండ్ చేసారు.జోగులాంబ అమ్మవారంటే నాకు చాలా సెంటిమెంట్,తెలంగాణ ఉద్యమ సమయంలో ఏ కీలకమైన కార్యక్రమమైనా ఉత్తర తెలంగాణ నుంచి ప్రారంభమయ్యేది.జాగృతి తరపున భవిష్యత్ లో ఏకార్యక్రమం జరిగిన జోగులాంబ గద్వాల్ నుంచే ప్రారంభిస్తామన్నారు.నడిగడ్డ ప్రజలు నీతి నియత్ ఉన్న మంచివాళ్లు యాప్ ద్వారా రైతులు యూరియా బుక్ చేసుకోవాలంట రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు లేవు ప్రభుత్వమే అందరికీ ఐ ఫోన్లు ఇచ్చి తర్వాత యాప్ ద్వారా బుక్ చేసుకోమని చెప్పాలి.యూరియా ఇవ్వటం చేతకాక పోవటం కారణంగానే కొర్రీలు పెడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియమ్మ పుట్టిన రోజు నాడు రుణమాఫీ అని ప్రకటించింది.కుటుంబంలో ఉన్న అందరూ 2 లక్షలు రుణం తెచ్చుకోవాలని రేవంత్ రెడ్డి చెప్పిండు.కానీ రైతులందరికీ మాత్రం రుణమాఫీ చేయలేదు 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి 25 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేశారు.గద్వాల్ జిల్లాలో ఇలాంటి పిచ్చి రాజకీయాలు నడుస్తున్నాయి.గద్వాలలో ఉన్న ఎమ్మెల్యే రేపు ప్రెస్ మీట్ పెట్టి ఏ పార్టీలో ఉన్నారో చెప్పండి.ఏ పార్టీలో ఉన్నావో చెప్పలేని ఎమ్మెల్యే ఎందుకు? అలాంటి వ్యక్తి ప్రజలకు ఏమీ చేస్తాడో ఎలా చెప్పగలడు? దేశంలో అయినా రాష్ట్రంలో అయినా ప్రభుత్వాలు ఇద్దరికే ఇద్దరికీ భయపడతారు.అందులో అడవిలో అన్నలకు సమాజంలో ఉన్నటువంటి రైతన్నలకు కానీ జోగులాంబ గద్వాల జిల్లాలో నీ నడిగడ్డ ప్రాంతంలో గద్వాలలో అత్త అల్లుళ్ల రాజకీయం చిత్ర విచిత్రంగా తయారయింది. ఆయన నేను ఈ పార్టీ అని చెప్పగలిగితే మేము ఆయనకు ఘనంగా సన్మానం చేస్తాం సత్కరిస్తాం.ఇప్పటికీ కూడా ఇక్కడి ఎమ్మెల్యే తన జీతం నుంచి బీఆర్ఎస్ కు పార్టీ ఫండ్ వెళ్తుందని చెడుతున్నాడు.ఇవ్వటానికి ఎమ్మెల్యేకు తీసుకోవటానికి బీఆర్ఎస్ పార్టీకి కొంచెమైన ఇంగితం ఉండాలి అని అన్నారు.అనంతరం సభా ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కాలినడకన ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.

# టైర్ల ఆయిల్ కంపెనీ నిర్మాణ పనులను ఆపివేయాలి

**- కాలుష్యంతో ఇప్పటికే అవస్థలు పడుతున్నాం**

**- కామారం సర్పంచ్ గ్రామస్తులు అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు**

చిన్నశంకరంపేట ఫిబ్రవరి 23(జనం సాక్షి)
టైర్ల ఆయిల్ కంపెనీ మండల పరిధి కామారం గ్రామ శివారులోని సర్వేనెంబర్ 303లో నిర్మాణ పనులు చేస్తున్నారని, ఇట్టి కంపెనీ నిర్మాణ పనులు వెంటనే ఆపి వేయాలని గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత, మాజీ సర్పంచ్ గడీల సుధాకర్, పాలకవర్గ సభ్యులు ప్రజలు వ్యతిరేకిస్తూ సోమవారం మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ కు వినపత్రం అందించారు. ఇప్పటికే టైర్లను కరిగించే కంపెనీ ఉందని, దీనివల్ల వాయువు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మరొక టైర్ల ఆయిల్ కంపెనీ నిర్మాణపనులు చేపట్టేందుకు భూమిని చదును చేస్తున్నారని. ఆరోపించారు. కంపెనీ ముందు రెండు చెరువులు ఉన్నాయని, దీంతో పంట పొలాలకు చేపల చెరువు సంపదకు పశుపక్షాదులకు జీవరాశులకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు ఇట్టి కంపెనీ కోసం భూమిని చదును చేస్తున్నారని గ్రామస్తులము అడ్డగించిన ఆ కంపెనీ యజమాన్యం మాకు పర్మిషన్ ఉన్నదని, గ్రామ ప్రజలను భయభ్రాంతుల గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కంపెనీ వల్ల భూగర్భ జలాలు కలుషిత మవుతాయని, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని వెంటనే ఈ నిర్మాణ పనులను ఆపివేయాలని గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత, మాజీ సర్పంచ్ గడీల సుధాకర్, యాదమ్మ, అనురాధ, రాములు, జిల్లా అడిషనల్ కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు.





# విద్యార్థికి నైతిక విలువలతో పాటు క్రమశిక్షణ అవసరం

**ఎంఈఓ పార్వతి సత్యనారాయణ**

తూప్రాన్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి):
విద్యార్థికి నైతిక విలువలతో పాటు క్రమశిక్షణ అవసరమని మండల విద్యాధికారి పార్వతీ సత్యనారాయణ తెలిపారు. యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే, బాలికల గురుకుల పాఠశాలలో తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థినుల కోసం "ప్రేరణ -- విజయానికి తొలి అడుగు" కార్యక్రమం లో పాల్గొని ప్రసంగి ంచారు. విద్యార్థి జీవితంలో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన అభిరుచులు, లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకుని ఆ దిశగా కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చుని తెలిపారు. చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ కూడా అవసరమని సూచించారు. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సమన్వయకర్త శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల దశ భవిష్యత్తుకు బలమైన పునాది వేయబడే కాలమని చెప్పారు. ముఖ్యంగా పదవ తరగతి బోర్డు పరీక్షలు విద్యార్థి భవిష్యత్తు నిర్ణయించే కీలక దశగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తూప్రాన్ మండల విద్యాధికారి పార్వతి సత్యనారాయణ, గురువుల గురుకులం నుండి ప్రధాన వక్తలుగా శివకుమార్, నవనీత, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సంధ్యా రాణి, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కుల ఉద్యమం**

**- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డిమాండ్**

**- మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్ రావు**



రేగోడ్,పిబ్రవరి23(జనంసాక్షి):
కుమ్మెర ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కుల ఉద్యమం చేపడతామని రేగోడ్ మండలం టి. లింగంపల్లి గ్రామానికి చెందిన ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్ రావు తెలిపారు. సోమవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ...నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఈ నెల 21న జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు నెలల పసికందును నిర్దాక్షిణ్యంగా తొక్కి చంపడం, మహిళలపై వ్యక్తిగతంగా విచక్షణారహితంగా దూషిస్తూ దాడి చేయడం మానవత్వానికే మాయని మచ్చని అన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా స్నేహితులు



టేక్మాల్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) : టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామానికి చెందిన నాయికోటి కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. టేక్మాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 లో పదవ చదువుకున్న విద్యార్థులలో ఒకరైన కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన సమాచారం తెలుసుకున్న ఆయన తోటి స్నేహితులు కమ్మరి సిద్దయ్య, యంఎ సలీం, భవాని లింగన్న జగదీశ్, కోటి రమేష్ లు కిషన్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయంగా 30 వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్బంగా సలీం, సిద్దయ్య మాట్లాడుతూ కిషన్ మరణం తమనేంతో కలచివేసిందని అన్నారు. కిషన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూన్నట్లు వారు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

**పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

జనంసాక్షి ఫిబ్రవరి23 నర్సాపూర్
నర్సాపూర్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంటిలో అడుగుపెట్టిన ప్రతి కుటుంబం ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి అర్హులైన కుటుంబానికి అందాలని అన్నారు అనంతరం నర్సాపూర్ మండలం రామచంద్రపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపి లలిత నర్సింగ్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం మాజీ ఎంపిటిసి అశోక్ మద్దూర్ సర్పంచ్ శివకుమార్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





## వన్ హెల్త్ పైలెట్ ప్రాజెక్టు అమలుకు సంగారెడ్డి జిల్లా ఎంపిక

సంగారెడ్డి, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో (ఎన్‌సిడిసి) యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (యుఎన్‌డిపి) సంయుక్తంగా వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్ ఫీల్డ్ అసెస్మెంట్ లో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లాను సందర్శించాయి. ఈ సందర్భంగా ఎన్‌సీడీసీ బృందం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు, ఎపిడెమియాలజిస్ట్, యు ఎన్ డి పి ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్ లక్ష్యాలు, అమలు విధానం, ఆయా శాఖల సమన్వయంపై చర్చించారు. తదనంతరం బృందం జిల్లా ప్రయోగశాల అయిన టి - హబ్ ను సందర్శించి, ప్రస్తుత పరీక్షా సదుపాయాలు, డిజిటల్ రిపోర్టింగ్ వ్యవస్థలు, వ్యాధి నిర్ధారణ సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం శాఖల ప్రతినిధులు, ఇక్రిసాట్ (ఇక్రిసెట్) ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. అనంతరం మంజీరా వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. డిఎంహెచ్ఓ డా. ఎం. వసంతరావు కన్సల్టెంట్, వన్ హెల్త్ డా. అతుల్ ఆనంద్, డా. సంజీవ్ సైని, డా. వెట్రివేల్ (కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్), డా. సయన్ రాయ్, డా. కార్డిలియా (ఎపిడెమియాలజిస్ట్), ప్రోగ్రాం ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మహిళా సంఘం భవనానికి భూమి పూజ



చిన్న శంకరంపేట ఫిబ్రవరి 23(జనం సాక్షి ) మండలంలోని ఖాజాపూర్ లో మహిళా సంఘం భవన నిర్మాణానికి సర్పంచ్ మన్నే బాలస్వామి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ భవనానికి 10 లక్షలు ఎన్ఆర్ ఈజీ ఎస్ కింద నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు భవన నిర్మాణానికి సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్ద అక్బర్. దేవేందర్. శేఖర్ రెడ్డి. మహేష్. పకీరయ్య. అక్బర్. ప్రభాకర్. వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కంఠారెడ్డి

చిన్న శంకరంపేట ఫిబ్రవరి 23(జనం సాక్షి ) మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చెడిమెల రాజు మాతృమూర్తి చెడిమెల నాగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకుని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి అంత్యక్రియల నిమిత్తం 5,000/- రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్‌లో గీతం విద్యార్థికి మూడు బంగారు పతకాలు

పటాన్చెరు ఫిబ్రవరి 23 (జనంసాక్షి) గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని బీ.ఆర్క్, తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు తెలంగాణ ముఖ్యమంత్రి కప్ 2025-26 పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటి మూడు బంగారు పతకాలను గెలుచుకుంది. సీఎం కప్ రెండో ఎడిషన్ తుది దశ పోటీలను ఫిబ్రవరి 20-21 తేదీలలో హైదరాబాదులోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించారు. పికిల్ బాల్ ఉమెన్స్ సింగిల్స్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్ పోటీలలో ఆశ్రిత నెగ్గి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంటును తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ ఛాంపియన్ షిప్ లో హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బిలియర్డ్స్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, పికిల్ బాల్





వంటి పోటీలను బహుళ-స్థాయి ఫార్మాట్ లో జరుపుతున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రారంభమై, తరువాత మండల, పట్టణ స్థానిక సంస్థల రౌండ్లను నిర్వహించారు. చివరిగా హైదరాబాదులో రాష్ట్ర స్థాయి ఫైనల్స్ నిర్వహిస్తున్నారు. ఆశ్రిత రాజు సాధించిన అద్భుతమైన విజయానికి గీతం నాయకత్వం అభినందనలు తెలియజేసింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఆమె అంకితభావం, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. భవిష్యత్తు పోటీలలో కూడా గొప్ప మైలు రాళ్ల కోసం కృషిచేయాలంటూ ఆమెను ప్రోత్సహించారు. గీతం కమ్యూనిటీ ఈ విజయం పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేసింది. ఇటువంటి









విజయాలు విద్యా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని పేర్కొంది.

# ఓటమి మరోసారి గెలుపుకు నాంది

**జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్**
**ఘనంగా ముగిసిన**
**రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ క్రీడోత్సవాలు**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (జనం సాక్షి): ఓటమి మరోసారి గెలుపుకు నాంది అని... క్రీడా పోటీలలో పాల్గొనడమే సువర్ణ అవకాశమని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అవుట్డోర్ స్టేడియం, వెస్లీ క్రీడా మైదానాలలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025 సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. సోమవారం రోజున సాయంత్రం ఔట్డోర్ స్టేడియం, మెదక్ లో రాష్ట్ర స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి



జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ శోభన్ బాబు, సాఫ్ట్బాల్ ఇండియా కోచ్ కృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారుడు

సాఫ్ట్బాల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్ ,జిల్లా విద్యాధికారి విజయ ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా యువజన, క్రీడల అధికారి రమేష్ వ్యవహరించారు. ముఖ్య అతిథి నగేష్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానమని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరింత పట్టుదలతో కష్టపడి క్రీడలలో రాణించేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో అభిషేక్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు గారు, మెదక్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, చంద్రమోహన్, అశోక్, ప్రభాకర్, మనోహర్, రమేష్, శంకర్, సత్యం, శ్యాం, రవి, సుజాత కుమారి, పద్మ, లతీఫా, కళ్యాణి, విజయకృష్ణ, ప్రతాప్ సింగ్, శ్రీధర్ రెడ్డి, డి.వై.ఎస్.ఓ. కార్యాలయ సిబ్బంది రాజు,మనీషా, సాయిబాబా, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రమ్ డేటా టు డెసిషన్స్





జనం సాక్షి ఫిబ్రవరి 23 నర్సాపూర్ నర్సాపూర్ పట్టణంలోని బి.వి.ఆర్.ఐ.టి లో 'డేటా టు డెసిషన్స్' పై వర్క్‌షాప్ విజయవంతంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో సోమవారం నాడు కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్ విభాగం ఆధ్వర్యంలో "ఫ్రమ్ డేటా టు డెసిషన్స్: ఎక్స్‌ప్లోరింగ్ ట్రెండ్స్ ఇన్ బిజినెస్ అనలిటిక్స్ ఎతః అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్ అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన థింక్‌మేట్స్ సీఈఓ విక్రాంత్ షిటోలే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా అనలిటిక్స్ రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో జనరేటివ్ ఏఐ యొక్క ప్రాముఖ్యతను, దాని అప్లికేషన్లను వివరిస్తూ విద్యార్థులకు కీలకమైన సూచనలు అందించారు. కన్వీనర్ డాక్టర్ కె. భీమ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ యు. గణేష్ నాయుడుల నేతృత్వంలో నిర్వహించబడిన ఈ వర్క్‌షాప్‌లో సుమారు 140 మంది విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ ల్యాప్‌టాప్‌ల ద్వారా ప్రత్యక్షంగా డేటా విశ్లేషణ పద్ధతులను ప్రాక్టీస్ చేసి నూతన మెళకువలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, వివిధ విభాగాల అధిపతులు , కళాశాల డైరెక్టర్ లక్ష్మి ప్రసాద్ మేనేజర్ బాపిరాజు ఇంతటి ఉపయోగకరమైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు భీమ డాక్టర్ యు. గణేష్ నాయుడులను అభినందించారు.

## గోవులను రక్షించుకుందాం..

**మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు**

సదాశివపేట ఫిబ్రవరి 23(జనం సాక్షి) గోవులను రక్షించడం అందరి బాధ్యత అని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు అన్నారు. సోమవారం సదాశివపేట మండల పరిధి వెంకటాపురం గ్రామ సమీపంలోని గోపాల్ గోశాలను మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు సందర్శించి గోవులకు దాన అందించారు. గోవులను సంరక్షించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం గోశాల నిర్వాహకులతో గోవుల ఆరోగ్యం, శుభ్రత పరిస్థితులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాణి, లాజర్, సద్దాం, దిలీప్, నాని, నితిన్, నవీన్, హర్ష, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

